శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

కపిలాచిత్రకారోపాఖ్యానము.

ఇది,

సరసకవివర్యుండును, కవిరాజమిత్రుండునగు,

కొమాండూరి - శ్రీనివాసార్యునిచే

రచింపంబడి,

శ్రీమదుభయభాషాభూషణ

బిరుదరాజ - శేషాద్రిరాజకవిరాజగారిచేఁ

బరిష్కరింపంబడి,

మ-రా-రా-శ్రీ, శ్రీమద్వెలుగోటి- ముద్దుకృష్ణయాచేంద్ర

మహీమండలాఖండలునానతిచే,

శ్రీకాశీవిశ్వనాథ ముద్రాక్షరశాలయందు

ముద్రింపంబడి

ప్రకాశితంబయ్యె.

వేంకటగిరిటవున్.

౧౮౯౫ సం॥ అక్టోబరునెల.

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

కపిలాచిత్రకాయోపాఖ్యానము.

ప్రథమాశ్వాసము.

శ్రీరామామణి గబ్బిగుబ్బగవఁ జెన్నారు గంబూషునిం । బ్రాన్వక్షమునందుఁ బూసి హృదయంబందు న్మహానందతన్ । ధీరస్తోత్రచయంబులందుచును నెంతేశివి శేషాద్రిపైఁ । గారుణ్యాకృతిఁ బొల్చు వేంకటపతిన్ గైవారము ల్సేసెదన్ ॥ ౧ ॥ సీ॥ జలనిధికన్యయై జనియించె నేలేమ తొగబోఁటిమగఁడు సైదోఁడుగాఁగ । ముల్లోకములపొంగమున నేలునే చానయణిమాదులగుసిద్ధులండగాఁగఁ । బతియురస్స్థంబుపై నుండునే సాధ్వి కౌస్తుభమణిమేలిగద్దెగాఁగ । రమణీయనిజకథారసపూరమేకొమ్మ నతులకొసంగునామెతలుగాఁగ । నతులపీహారణవిన్యాసకృతపదాబ్జ రేణుపటలంబుదీనదారిద్ర్యహరణ । కాంచనముగాఁగఁ బొల్చునక్కమలసకల । సంపదలుమాకొసంగుతనింపుమెఱయ ॥ ౨ ॥ సీ॥ గిబ్బతత్తడిరాతుగుబ్బలిరాకూతు గబ్బిగుబ్బలువట్టునిబ్బరంపు । తిగకంటియొకిమీఁదఁ దొగలసంగడికాని సిగయందు జెర్వమే ల్సొగసుకాఁడు । ననవింటివంటయామునడంచినసిపాయి సతికిసామేనిచ్చు జాణకాఁడు । గట్టుసింగిణిఁ బూను దిట్ట దారుకవనస్త్రీజనమోహనశ్రీయుతుండు । భృంగిరిటనాట్యమోదుఁ డాశ్రితశుభదుఁడు । నిరయసంత్రాణకరుఁడుమావరుఁడు సర్వ । భువనరక్షణదక్షుఁడు భవుఁడుమాకు । సకలమంగళసూచనల్పొంఘటించు ॥౩॥ చ॥ చనుగవఁ బట్టిచూచినగి చానయి వెంతయుఁ గట్టినీమనంబును నిటులుంట సందిగ్ధమె భూధరనందన వౌటచేఁ గదా । పనుపడె నిట్టులంచలరు భావరసంబుగఁ బల్కు శంకరుం । గనికడు నానఁ దోఁపనగు గౌరి భజింతు శుభైకసిద్ధికిన్ ॥ మ॥ గరిమన్ బంగరు వీణియం గరము జోకన్ మీటుఁ చందుర్ శ్రుతు । ల్వారివిన్ గూరిచి గండుఁగోయిలవలెన్ విన్నాణపుం బాటమా । ధురి గన్నా

సరస్వతిన్ గని యెదం దోరంపు గారంబునం । బరమానందము జెందున
ల్వఁగడు సంభావింతుధీప్రౌఢికిన్ ॥ ౫ ॥ మ ॥ పతియంకస్థలపీఠినిండు
కొలువై బహిర్ముఖస్త్రీగణ । స్తుతులం గైకొని వారికిన్ మహితసంతో
షాతిరేకంబునన్ । జతనంబుల్ సమకూర్చిహృద్య కరుణా చాతుర్యవా
క్యంబులు । న్నతివాక్రుచ్చెడువాగ్వధూమణిమహా న్నత్యోన్నతులిచ్చున్
గృపన్ ॥ ౬ ॥ సీ ॥ అకలంకచంద్రచంద్రికలీను నెమ్మేను గలవాఁడు శ్రు
తులలో వెలయువాఁడు । సతతుంద్రకరుణాకటాక్షవీక్షణరోచి కలవాఁడు
నిగమాంత గరిమవాఁడు । నిర్మలనిజచరిత్రోర్మికీర్తిసుధాబ్ధి గ
లవాఁడు శ్రీయుక్తిఁ జెలఁగువాఁడు । తనలోననిఖిలభూతములుంచు కొను
పెంపుఁ గలవాఁడు జపియింపఁగాచువాఁడు । నమలవిజ్ఞానమహిమచేఁ గ
మలజాండ । కోటిఁగనువాఁడు విద్యలఁ గొఱలువాఁడు । పరమసాత్త్వికధ
ర్మసంపదలవాఁడు । నగుహయగ్రీవుఁ బరదేవు నభినుతింతు ॥ ౭ ॥ గీ ॥ అఖి
లవేదాంతవిహితవిద్యామనీషి । మానితాయనమైన రామాయణంబుఁ ।
జేసి ముల్లోకములయందు వాసికెక్క । నట్టివాల్మీకి నుతియింతు ననవరతం
బు ॥ ౮ ॥ క ॥ నరనారాయణలీలా । భరణపరిష్కృతమనోజ్ఞభారతకన్యన్ । ధ
రణిసృజించినవ్యాసాం । బురుహాసనుఁ గొలుతు నన యమునుహృదయ
మునన్ ॥ ౯ ॥ ఉ ॥ నిత్యము సంస్మరించెద ననింద్యచరిత్రుల సాధువృ
త్తులన్ । సత్యమరేశదేశికుల మాన్యుల ధన్యుల ధాతృకల్పులన్ । స
త్యవచోధురంధరులఁ జారుయశస్వులఁ బుణ్యమూర్తులన్ । బ్రీత్యతిరేక
మొప్పఁగను బిల్హణమల్హణకాళిదాసులన్ ॥ ౧౦ ॥ తే-గీ ॥ అవని
భారతరామాయణాదికృతుల । నాంధ్రభాషనొనర్చిన యట్టిఘనుల ।
దివ్యసములనునన్నయఁ దిక్కయజ్వ । నెఱ్ఱయను భాస్కరాదుల నెంతు
మదిని ॥ ౧౧ ॥ చ ॥ పసగలుగంగ ధాత్రినొక పద్యముఁ జెప్పఁగలేరు
మంజువా । గ్విసరము పొంతఁబోరు సుకవిప్రవరుల్ దగఁ జేయు కబ్బముల్ ।
వెసదోసఁగొందఁజేయఁగను వేగతులం బరికించి తప్పులే । రసమునరోయు
దుష్కవులఁ బాల్జులౌ వారిని నిరాకరించెదన్ ॥ ౧౨ ॥ చ ॥ అనియిటులిష్ట
దేవతల కండఱకున్ మొగి వందనంబుల । న్ననుపడ జేసి వాఙ్నిపుణ భవ్య

కవిప్రవరోత్కరంబుఁ జం । తనమునొనర్చ వక్రకవితండము సిమ్ములగే
రి కబ్బముల్ ।. ఘనమతితో నొనర్చ సమకట్టి మదన్వయముల్ వచిం
చెదన్ ॥ ౧౩ ॥ సీ ॥ ఏమహామునివర్యుఁడేపుతోఁ దపమాచరించి బ్రహ్మ
ర్షినా నెంచఁబరఁగె । నేపారి కాంక్షిదా సృష్టికిఁ గర్తన్ నల్వకుఁ బైచే
యనంగ నెగడె । నే తాపసుండు బల్పాతిమీరఁ ద్రిశంకు నాకచ్యుతునిఁ
గాక సాఁకియడరె । నే జటాధారి బిడౌజోర్ధపీఠిపై నెనయఁదై త్రిశంకు
నినునిచి వెలిఁగె । నతఁడు నిటలాంబక ప్రభావాధికుండు । జగదతీతైక కీర్తి
విస్తారకుండు । ఘోరతాపసనియమ విహారకుండు । కౌశికుండొప్పుము
నిరాజకౌశికుండు ॥ ౧౪ ॥ క ॥ ఆకౌశికు పేరిటన । స్తోకంబై గోత్రమొం
డుసారిది నెగడిన్ । లోకైక పావనులుసు । శ్లోకులుఁ దద్గోత్రమునను జొ
ప్పడిరి ద్విజుల్ ॥ ౧౫ ॥ ఉ ॥ ఆమహిదేవతాన్వయసుధాంబుధి సత్క
విచంద్రులెందఱే । భూమిఁ బ్రసిద్ధులై విబుధ పుంగవులై బలువన్నెకెక్కి
రా । హైమనగేంద్ర సేతు కలితాంతర భూతల మందు సర్వవి ।
ద్యామహనీయు లుత్తము లుదారులు ధీరులు సత్యశీలురున్ ॥ ౧౬ ॥
వ॥ అందు ॥ సీ ॥ బహువిధనిపుణైక భాషావిశేషంబు శేషాహినైన
నుఁజిన్నపుచ్చ । మంజులరూపాతి మహిమానుభావంబు చెఱకువిల్తుని
నైన నుతియఁజేయ । వివిధవాంఛితవస్తువిశ్రాణనస్ఫూర్తి రాధాత్మజు
ని నైనరట్టుఁబెట్ట । వితతవిద్యాసమున్నతమనీషావాప్తి సురదేశికునినైన
నుంకమడుగ । యజనకర్త్రాది కార్యచర్యావిభూతి । [illegible] బుధనికరంబు
కోర్కెలను దీర్ప । బంధుచింతామణియనంగఁ బరఁగెభువిని । వీరరా
ఘవయజ్వాక విప్రవరుఁడు ॥ ౧౭ ॥ చ ॥ అతఁడు దయాస్తశైలతుహినా
చల సేతుపరీత భూమియం । దితనికి సాటివోల్పనితఁడే యనిపండితులె
ల్లఁబల్కన । ద్భుతమృదువాక్యమత్రిక్రియలభూపతికోటికి మెచ్చుఁగొల్పి
ఘూ । ర్జితమణి భూషణాంబర విశేషములన్ గొమరొప్పనెంతయున్ ॥
క ॥ శంకరనిభ విభవుఁడుమీ । నాంకమనోజ్ఞాంగుఁడగుచు నాఘనుసుతుఁ
డై । పంకజభవవాక్పతురుఁడు । వేంకటనారాయణాఖ్యవిబుధుఁడుప్పొటె
న్ ॥ ౧౮ ॥ క ॥ అతఁడలవాణీనాథ । ప్రతిభాదీపితుని వీరరాఘవధీరున్

జతనంబునఁగనియెంగడు। మతిమన్నుతిపాత్రు శాంతుమాన్యుఁ ధన్యుఁ ॥ ౨౦॥ ఉ॥ ఆసరసుండుగాంచె సుగుణాన్వితు శాంతుని కావ్యనాటకా। భ్యాసనిరస్తదుష్కవిచయామిత చర్యుని గృష్ణయార్యునిఁ । వాసిగ నాహయాస్య పదభక్తిని యుక్తునిఁ బండితోత్తమా । శ్వాసితుసజ్జనా శ్రయవిశారదునిఁ నను శ్రీనివాసునిఁ ॥౨౧॥ క॥ వితరణతరణితనూ జుఁ । చతురవచోనిపుణుఘను సుజనుఁగృష్ణార్యుఁ। జతసేయరాదు శేముషి । మతిమంతుండై నమఘవమంత్రికిఁదక్కఁ ॥౨౨॥ గీ॥ ఏనన్నుం జెప్పికొనం । గానగునే మామకీన కావ్యముగనినఁ ।ధీనిధులకునాదగువి । జ్ఞానముఁదెల్లమగుఁజెక్కు గాధలిఁ కేలా ॥౨౩॥ మ॥ ధరఁజైతన్యము నొందియందునను విద్యాభాజనంబైనయీ । నరజన్మంబునఁబూరుషత్వమును జ్ఞానంబుఁ రహిఁ గాంచిబం । ధురవిద్యాపరిలబ్ధతఁ బరఁగిసద్యోవాంఛితంబుల్మహా । కరుణాపూర్తిఁ నొసంగు శేషనిలయుఁ గాకన్యావాక్రుత్తునే ॥౨౪॥ సీ॥ తులకించుక్రొమ్మించుబలుసంచునిరసించు సవరైనపైడిపచ్చడమువాని । సిరిఁజెంపుమవ్వంపుజిగినింపు తుదఁగెంపు తొలుకాఁడుతమ్మికందోయివానిఁ । జిగిజిందు తొగవిందునగు నందమగుమంద హాసమనోహరా స్యంబువాని । నలువైనసిరులీనఁ గలచానచెలరొచువిరివిమీరినయొప్పుటురమువాని। వలపలనుడాపలనుఁగేల బటువువాలుఁ। జెందమునుఁజెల్వుదై వారఁజెలఁగువానిఁ । బాపరొగట్టుపట్టునఁబరఁగువానిఁ । గృతిపతిఁగఁజేతునీకబ్బమతిశయిల్ల॥ ౨౫॥

షష్ఠ్యంతములు.

క॥ శ్రీమంజుస్తనపరిమళ । సామగ్ర్యంచితవిపులలసద్వక్షునకుఁ। కామితఫల వరదునకును। క్షేమంకరునకుని తాంతశ్రీమంతునకుఁ ॥౨౬॥

క॥ ధన్యునకవిరత నతశత । మన్యునకాశ్రిత జనాతిమన్యుహరునకుఁ। వన్యేభ వాంఛితైకవ । దాన్యునకునయనవిరస్తభవళాబ్జునకుఁ ॥ ౨౭॥

క॥ కరుణాపాంగనిరీక్షణ । భరితామర ముఖసమస్తప్రాణిచయునకుఁ । శరణాగతజనఘనసం । సరణార్తివిమోచనునకుసత్వమయునకుఁ ॥౨౮॥ క॥ నిరయుతముఃఖరికిరునకుఁ। బరమార్యస్రప మహీధ్ర

వజ్రధరునకుఁ । గురువైభవునకు ననుజగ । ద్గురునకు సాత్త్వికగుణునకు
ద్రుహిణగురునకుఁ ॥ ౨౯ ॥ క ॥ వితతదయాగుణమతికిని । నతులితగాం
భీర్యనిరసితాంభఃపతికిన్ । సతతశ్రుతిముఖనుతికిని । హతదుష్కృతతతి
కి వేంకటాచలపతికిన్ ॥ 30 ॥ ఆ.వె ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగ నా
యొ । నర్చునలపురాతనంపుఁ గథకు । లలితఫణితిగ కపిలాచిత్రకాయ
సం । పాదమునకుఁ గ్రమము వఱలఁ జేతు ॥ 3౧ ॥ సీ ॥ సకలద్విజానీక
సంతుష్టినొనరించు ఫలభరితద్రుమాస్పదమునగుచు । మహితసదాళుల
మధుపానమునఁ దన్పు ప్రసవనికుంజసంపన్నమగుచుఁ । బరమహంసవ్రజ
పారిప్య సారసనాళ సరససకాసార విస్తారమగుచు । ఘనతాపసోత్కరా
కాంక్ష్య సత్ఫలపత్ర కుసుమాభినవకుశాంకురమగుచు । సకలచేతన
చిత్తరంజనమనోజ్ఞ । కలితగంధర్వకామినీగానమగుచుఁ । షడృతువిభ్రా
జితైకభూజాతమగుచుఁ । దనరు మహియందు నైమిశంబను వనంబు ॥ 3౨ ॥
వ ॥ అవ్వనంబున నివ్వటిల్లు ద్వాదశవార్షికసత్రయాగావసరంబు
న శౌనకాద్యఖిలమహామునుల చెంతకు యాగావలోకనకుతూహలి
చేతోభాసురుండును, నీతిశాస్త్రపురాణేతిహాసకథాసుధారసాధారుం
డునుఁ, ద్రికాలజ్ఞానసంపన్నోదారుండును ననవరతహరిచరణస్మర
ణామృతపానమత్తచిత్తవికారుండును, వినయసౌజన్యసమేతుండునగు
సూతుండు విచ్చేసిన నమ్మునులతనిఁ శ్రద్ధఁ జేసి విధివిధానంబున నుపచరిం
చి యుపలాలించి యతనివలనఁ గొన్ని పుణ్యకథలు వినం గోరినఁ బ్రస్తా
వోచితపుణ్యేతిహాసంబుల వారలకత్యంతానందంబుఁ గొల్పుటయు నం
డునఁ దనివిసనక వాచంయములు కర్ణరసాయనంబుగ నొక్క పుణ్యై
తిహ్యంబు వక్కాణించుమనుడు ముదంబున రోమహర్షణి రోమహర్ష
ణశరీరుండై యత్తపోధనులకిట్లనియె ॥ 33 ॥ చ ॥ అనిశతపస్సుశీలవిభ
వాతిశయంబున మించి యోగవి । ద్యను వెలయించి యంతఁ గనుదత్తులు
ధీరలె కారె మీరెఱుం । గనియది సెప్ప నేర్తునె యకల్మషమానసులా
రనాపయి । న్నెనరుఁ దొలంకనాడితిరి నేఁగడు బేల నిఁకేమి చెప్పుదున్ ॥
క ॥ ఐనను నేనెఱిఁగినయొక । మానితనవచరితమీకు మదికింపుగ వ్యా ।

సానుగ్రహమున నుడివెడఁ। బూనిక దైవారమౌని పుంగవులారా॥౩౪॥ క॥ మున్నమరమౌనివర్యున । కన్నలినప్రభవుఁ డతిదయారస మెదలో। నన్నలిపి చెప్పె నొకకథఁ । బన్నుగ వాక్రుత్తు వినఁగ వలయుఁ దానిన్ ॥౩౫॥ శా॥ శ్రీకింబుట్టిన యింటిభాతికి లిమిన్ జెన్నొందిమందాకిని । న్దాఁకొన్నట్టి యనూనపుణ్యతరమౌస్థానంబు నందొప్పెడిన్ । గోకర్ణంబనుపత్తనోత్తమము శ్రీగోవింద పాదాబ్జముల్। వీఁకన్ గొల్చెడి సజ్జనుల్గలిగి పృథ్వీసాధ్వి చేర్చుక్కనాన్ ॥౩౬॥ సీ॥ రంజితంబగు నపరంజిగోడలయొప్పు పగడంపు మేలికంబములచొప్పు । తోరమౌ పచ్చల తోరణంబులతీరు రమణీయ మణికవాటములసౌరు । పద్మరాగాంశువుల్ బలియుమేడలమెప్పు మగఱాలమించు మాడుగులవిప్పు । పాలుపైనవలపుల పుష్పఁదోటల పెంపు లలిమించు తమ్మికొలఁకుల సొంపు। పచ్చ టెక్కెలపక్కి బాబావజీరు । గేరుపురుషులు రతిసౌరు గెలుచు సతులు । గలిగియాప్రోలునగజాలునలకనైన । సురపురమునైన వైకుంఠపురమునైన ॥౩౭॥ చ॥ పురివరణాగ్రవీధి సురఘుంగవులచ్చరలన్ మహానురా। గరసమెలర్పఁగూడికడఁకన్ సుఖియింతురు చెంతస్వర్ధునీ। సరసిజవాసనల్ ద్రిదశసాల లతాంత మనోజ్ఞ వాసనల్ । కరముగ్రహించివీచుచును గాడుపు మోదముగూర్పనిచ్చలున్ ॥౩౮॥ ఉ॥ ఉన్నతసాల మాత్మభవునోషధి నాథునిరుద్ధఁ జేయను। త్పన్నఘనేష్యభంగపఱుపన్ మది నెంచి పయోధిరాజము । చ్ఛిన్నతఁ గోటచుట్టువిడిసెన్ రహినాఁగనగడ్తనిమ్నతన్ । జెన్నలరున్ దరంగముల చేభయదంబగు ఘోషమొప్పఁగన్ ॥౪౦॥ సీ॥ వాణీమనోహార వైఖరిఁజెలువొంది చతురాస్యునొక్కింత సరకుగొనరు । రాజశేఖరవృత్తి రంజిల్లిపౌరుష హీనాంగుడనిభవునీసడింత్రు । నిధిపతిత్వమ్ముల నెగడితమ్మునితోడ జగడించునని యక్షుఁ దెగడుచుంద్రు । హాలముఖ శ్రీయుక్తి నలవడిబలుని నాగలిహానికరమని చులుకనెంతు । రచటిద్విజరాజవిట్చూద్రు లనవరతము । మంజువాగ్వైఖరియునసమానవిజయ । బహువిధధనాధికత్వశుభప్రసక్తి । లలరఁదనరుదురనిశంబునఘులగుచు ॥౪౧

చ॥ విగురుకటారి [illegible] బుగెల్చియా। శర
ములఁ జంచలంబులగు చూపులగెల్చి నిరంతరంబు లెం । కగమరునే
లికొందురె సకంబుననప్పురి వారకామినుల్ । దగమనుజుల్మనోజ శర
తాడిత చిత్తులుగాఁ గనద్భ్రమే ॥ ౪౨ ॥ క ॥ పురికలభ పఙ్క్తితుండము ।
లురియగఁ జదలాననెత్తియున్నతిఖధునీ । సరసిజపరాగపటలిన్ । గర
ముమదస్వేదమడఁచుఁగడఁకననిశమున్ ॥ ౪౩ ॥ చ ॥ ఎలయునినాశ్వ
ములిద్దివిన హీనతరంబుగఁ బర్వనేతనం । బులసతతంబుముంచుఁదమపూ
న్కి వెసన్ మఱలంగనేరకం । చలవడుచిత్రవైఖరుల నన్నిదెసల్ గల
యంగద్రిప్పిసాఁ। దులమదులుబ్బఁజేర్చురహిఁదొంటియెడల్విడకప్పురిన్
హారుల్ ॥ ౪౪ ॥ క॥ భటులుగ్రస్ఫురణమహా । నటులుమహా చటులసిం
హనాదచలితది । క్తటులు జయోత్కటులగుచును । బటుగతినలరుదు
రువైరి భయదార్భటులై ॥ ౪౫ ॥ సీ॥ హరిపదధ్యానవి ద్యాపరాయ
ణపార వశ్యులైయడరుసద్భక్తవరులు । సముచితాభ్యాగత స్వామిపూ
జాచారసారులై పరఁగు సాంసారికులును । సకలశాస్త్ర పురాణసంహి
తాభ్యాససమ్మానితోదారవిజ్ఞానధనులు । సప్తతంతువులాదిసలిపిపా
రముఁగని యవభృథస్నాతులౌ యజ్వవరులు । వరలనప్పురమధికపావ
నతఁబరఁగి । సకలజాత్యుచితాచారసరణిఁ జెలఁగి । కల్లకపటంబులెఱుఁ
గకయెల్లజనులుఁ । దనరుదురుశివినప్పురిఘనతపొదల ॥ ౪౬ ॥ సీ ॥ ఉ
దిరిసొమ్ములవేల యొదవపుసమకంచు గుణమణిహారముల్ గూర్చికొను
చు । రిత్తమాటలుమనః ప్రియదముల్గావంచు పలుమాఱువనమాలిఁ ద
లఁచి కొనుచు । మోహరాగద్వేషములు ముక్తికెడమంచుఁ జెలఁగిభ
ర్తలనెప్పుగొలిచికొనుచుఁ ద్రమకున్నకొలఁది పేదలనర్థులనునన్నతృ
ప్తులఁగాఁజేసి గుప్తలగుచు । వలఁతి తనమెంత యునునచ్చుపడఁ గసు
ముఖు। లగుచు సత్కార్యములుసేయు చతులరీతి । దేవ గురుపూజనా
ధరభావలగుచుఁ । జతురలైన పతివ్రతా సతులుగలరు ॥ ౪౭ ॥ ఉ॥ లీల
నెసంగునాపురిది లీపునలున్ నహుషున్ త్రిశంకజున్ । బోలిదయాగుణ
స్ఫురణఁ బొంపిరివోవకసత్యసంపదన్ । దూలి చనంగనీకహరి తుల్యుఁ

డునైకడు నొప్పుఁబేరు గో। పాలుఁడనంగ యాదవుఁడు పద్మహితాప్రతిమానతేజుఁడై ॥ ౨౮ ॥ తే.గీ॥ అతుల దానగుణస్ఫురణతబలీంద్రు సురుచిరంబగు తేఁకువ సురగిరీంద్రు । భక్తి పరతంత్ర చతురతఁ బన్నగేంద్రు । నలఘుమతిఁ బోల్పవచ్చు నయ్యాదవేంద్రు ॥ ౨౯ ॥

చ॥ అతనికినేకపత్నిగను మారునకున్ రతియాకపర్దికిన్ । సతియల వజ్రికిన్ శచి కృశానునకమ్మెలి స్వాహయున్ గదున్ । జతనము తోడఁ గల్గినటు చారుగుణాధికయొప్పి శ్యామనా । నతులితసద్గుణంబులనన న్యసతీత్వమునన్ జెలంగెడున్ ॥ ౩౦ ॥ సీ॥ పొలయల్కయైననుబుట్టదం దొరులకు పతిపై నిసతికసమ్మతము లేదు । బంధువారమున కేపఁడవాం ఛలొందగూతున్ రతిథులకెప్డు లేదఅమరయును । విసువకదమకన్న నిసు పోలికి నర్థిన్ విచారింతు రర్థిన్ కోటి । బ్రాహ్మణ గురు పూజ భక్తి వైరాగ్యంబు నిర్మలహృదయంబు ధర్మగుణము । నలరనాదంపతు తువొల్తురధికవిభవ । భూతివిశ్వేశుఁడల యన్నపూర్ణ యనుచు । జన ముదము నెప్పుబొగడఁగ సరవి నెగడి। హరిపదాశ్రయమత్త చిత్తాబ్జలగుచు॥ ౩౧॥ క॥ అడరెడివిడిముడికినిమే । ల్నడువడికినిదగినయట్లు నారీమణియున్ । గడుఁబేర్మిఁ గూర్చె నతనికిఁ । బుడమిజనులలోన నట్టిపోఁడిమిగలదే॥౩౨॥మ॥ సుతులుంభ్రాతలు జుట్టములు జనులుజిష్ణున్ వేల్పులట్లర్తిలిన్। జతనంబొప్పఁగఁదన్నుఁగొల్వసముదంచల్లీల దేవేశుతో। జతయాసంపదనందిసంతతము నిచ్ఛాభోగహేలాపరి। స్థితచిత్తోన్నతిధర్మనిష్ఠిత సుబుద్ధిన్ మించుభవ్యంబుగన్ ॥ ౩౩ ॥ మ॥ తతతేజోపరిలబ్ధశత్రుపురసంతానంబునన్ గట్టును। న్నతహైరణ్యజయ ధ్వజాగ్ర తతినానావర్ణవైచిత్ర్యసం। చితవస్త్రంబుల నారతంబుబఱపున్ జీమూతవారంబును। ద్ధతవాతాహత సంభవోద్భటపటాత్కారధ్వనిస్ఫూర్తిచేన్ ॥ ౩౪ ॥ మ॥ తనధర్మోద్ధతిచేనధర్మమును జెంతన్ జేరరానీకయెం । దునసత్కీర్తులువుట్టనీకయరిసందోహంబు డాయంగధా । త్రినివెన్నికయతండుద్ధారమహిమాధిక్యంబునన్ భూతలం। బును బాలించెను రామునట్లడరిసంపూర్ణప్రతాపంబునన్॥౩౫॥క॥ అతఁడరులఁబఅపనతిముఱి। సతులుందారును

విముక్తసర్వపాపులునై వెలుఁగుచుండు గాయులెల్లరు । బ్రతికియుదురదిపులను
మునులభవనములందుఁ ॥ ౫౫ ॥ వ. ఇట్లనన్యసామాన్యుండును మహానుభావుం డ
గు నయ్యదువంశేశుండు నిరంతరదానజలధారాపరితృప్తవనీపకవ్రాత
కుండును వైరిఘాతుకుండును సుగుణమణిగణరోహణధరణీధరుండును ప్ర
జ్ఞాధురంధరుండును నతులితలలితలావణ్యాంగవిజితమారుండును భుజ
బలతులితకుమారుండును నతలాలితలసకలభోగభాగ్యవైభవ వారిజాహ్వా
హుండును భూభారవాహుండును గోబ్రాహ్మణసంరక్షణైకశీలాలాపుం
డును గంభీరతర మంజులాలాపుండు నగుచుఁ బోలుపొందుచుండు నతని
కి ॥ ౫౬ ॥ సీ॥ శశిమండలప్రకాశచకచకస్ఫురణంబునఁ బి - చ్చిలరుచులొప్పెడు
లునవియు । ఘనఘనాఘనరోచిఘనకునఘనసచ్ఛవినవచామనిచా
యలవియు । హల్లకకాంతిచంచల్లీలఁ బాసించు కోకనదచ్ఛవిఁ గోలఁజిలున
వియు । నానావిధద్యుతి మానితస్వమునుఁ గాంచు చిత్రవర్ణములుండు సై
లఁగునవియుఁ । గలితపాటలరుచివిభ్రాజిలులునవియు । ఘనకువర్ణకు
నకీడుగానడరునవియు । నగుచుఁ గదుపులుపదుపులు మిగులఁ గలుగు । వా
ర్యుపట్టులనెన్నంగఁ దోడరరాదు ॥ ౫౭ ॥ సీ॥ కపిలమందాకిని కామధే
నువసంత తిలకముల్గంగనందిని స్వరోచి । యంబమనోజ్ఞకంజాక్షి విశా
లాక్షి యన్నపూర్ణ భవానిహంసరుచిర । పుష్పకోమలిలక్ష్మిపుణ్యభా
గీరథి గౌరిరామాంగి శృంగారికములు । భాగ్యవిమంజుల దుగ్ధకోమలి
మంజుఘోష మోహినిపద్మకుందరుచిర । శ్యామకుముదిని భూదేవి హే
మరేఖ । చంద్రమందార శశిరేఖ శారదాంబ । నాఁగఁ దొట్టినబహువిధ
నామములను । వఱలు సురభులు యాదవేశ్వరునియింట ॥ ౫౮ ॥ క॥ త
నగోపాలకనామం । బనఘుతనన్వర్థమగుచు నడరఁగనతఁడుఁ । దన
మ్మున నఱఁగొలఁ బెంచక । యనవరత దయాసమగ్రుఁ డగుచుఁ దఁజే
యుఁ ॥ ౫౯ ॥ క ॥ పైఁడాటరాచరికపా । ప్పెడకయాసప్పుఁడు వాని
నెల్లప్పుడుసం । మోదంబుగ దూరనరయుచు । గాదిలిచేఁ బగలునాత్రగాఁ
బోషించుఁ ॥ ౬౦ ॥ చ॥ సకలపదార్థసారంబుఁగని సంతసమందుచు
నిందువేడ్కగో । పకులకమూల్యరత్నములు నల్వలుసన్నని భూషణం

బులో । క్రొక్కనికి వేఱువేఱుగ ననూనమతిన్ ఘనమైనపారితో । పికము
లనిచ్చి సంతసిలఁ జేయును నిచ్చలు నిచ్చలారఁగన్ ॥ ౬౧ ॥ ఉ॥ వారలు
మోదమందుచున వారిగనిచ్చినభూరిరత్నవి । స్తారములం ధనాఢ్యులయి
ధర్మపథంబున స్వామికార్యముల్ । బేరిమిఁ జేయుచున్ బసులఁ బెంపె
సలారహిమాద్రికాననో । దారమనోజ్ఞతాతృణవితానము మేఁపుదు రె
క్కుడమిఱలిన్ ॥ ౬౨ ॥ చ॥ దినదినమీగతిన్బసులఁ దృష్ణయునాకలిసంద
కుండఁ బెం । పునజలఘాసముల్గడిది పూనికతోనిడి సంజకింటికిన్ । గొన
కొనితోలి తెచ్చిలలి గోష్ఠములన్ వెసఁజేర్చి దూడగుం । పునునలయా
లఁగూర్చి [illegible] నుపోఁడిమి సేయుదు రెప్పుభక్తులన్ ॥ ౬౩ ॥ సీ॥ తర్ణకం
బులు పాలు [illegible] బాఅడల్లులు ప్రేమవర్ధిల్లఁ జూడఁ దఱుపు లేఁకట
దూటు తెఱుఁగ సురభులు ముదమంది మెడఁద్రిప్పి మూర్కొనంగ । వత్స
ముల్బ్రదుకుల వలన మోకరిలి దుగ్ధముఁగ్రోలనాలు సంతసముఁ జెందఁ ।
బేర్మి మూపుల [illegible] జెనఁగ వేడుకఁ బసుల్వ్రేఁక బెంపొందిమేనాకదిపురఁ ।
గనులపండువుగాఁగ నక్కడిజనంబు । గోష్ఠపరిసరవరులై గుంపుగూ
డి । యుదయకాలంబులందు నమ్మొనవుపదుప । వేడ్కఁ గనుచుందు
రావింతవేయునేల ॥ ౬౪ ॥ చ॥ మధురసుధోపమేయరుచిమద్ధవళస్థిర
చంద్రచంద్రికా । సదృశపయఃప్రపూర్ణమగుసన్నుతకుంభసమాజముల్
లస । ద్విధిభుజశీర్ష దేశములఁ బేర్మి వహించియహర్ముఖంబులం । ద
ధిపతియింటికిన్ గొనుచు నర్మిలిఁ బోదురు ఘోషవల్లభుల్ ॥ ౬౫ ॥ చ॥ అ
డరఁగ దొడ్డపట్టులను నాలఁగడంక చెలంగఁ దీవ్రతన్ । వెడలఁగ దోలిమే
పుఁ దెలి సీరుగలట్టినదీతటంబులన్ । వెడదబయళ్లఁ గొండలనపీనవనం బు
లఁ దొట్టిత్రిప్పిమి । న్నడిదలకన్ డెక్కు నదనన్విడి యుంతురు చల్లనీడ
లన్ ॥ ౬౬ ॥ వ॥ ఇట్లనుదినంబు గోపాలురు గోగణంబుఁ దుహినమహీ
ధరగహనాంతరంబున నొచ్చెంబు లేని యులపచ్చని పచ్చికఁ గడుపునిండ
నిచ్చలు మేపుచు సుధాసదృశ నిర్ఝరీ జలాస్వాదనంబున నీరువట్టు
శాంతిం బొందించుచు ఖరకరకిరణంబులు సొరక దట్టంబగు నాకుజొం
పంబులగు బురుకొని యిరులుగ్రమ్ము తరులతా శీతల చ్ఛాయలగుదురు

సేచుఁచు సంజకు మందందొట్టుపట్టులకుఁ దాచుఁచున్నంత॥ మహాస్రగ్ధర॥ ఇటులుద్యత్ప్రౌఢితో గోహితమతియుతుఁడై యేర్పడఁ యా వృండో। కృటంబోషింపఁగఁ గాలక్రమగతిఁ గఱవు గ్రంబుగావచ్చి రెండేం డ్లెటవానల్లేమి లోకంబెలమి చెడినచో నేరులం జెర్వులందం। తటఁదో యంబోకృ చేరంతయునుగలుగమిం దాపసుంతెంతఁబర్వెఁ ॥ ౬౭ ॥
సీ॥ అడవుల నెరఁగలియెడ నెడదరికొనఁ [illegible] పిండులుమింటఁబఱచియ [illegible] । ప్లవగేంద్ర[illegible] ప్రతతిగొ[illegible] ప్రాంకిఁదంపశూకంబులుదరులఁ జొ[illegible]గఁ। పడమటికరునరి వడనై సవగమ్ము [illegible] ద్విటొ్కటిగహానముల్వ్రేడి చివెడల [illegible] వల్లభులాత్మపల్లవోష్ఠులఁగూడి సెలయేట [illegible] రులఁ డెంకుల నొనర్ప। సకలసత్త్వైకతాప[illegible] జనకమ[illegible] చు। వన్య[illegible] సముద[illegible] మహాభయద[illegible] చుఁ। బధికజనులకు రేలను బయసి [illegible] నకు। నవరగుచుఁ బొల్పు మండువేసవి సెలంగె ॥ ౬౮ ॥ సీ॥ మహిసమస్తప్రాణి మండలి పవలంగా మన్కిపట్లనుబాసి మలయదయ్యె। దవవహ్ని [illegible] పవమానమైత్రికిఁ గడఁకతో నెడఁబాటు గాంచదయ్యె। దిక్కుడ్యతతి [illegible] దీప్తిచేఁగాఁగి జేగురుగావురులుమానికొ[illegible] యె। బకజ[illegible] ప్రతతియామిష కాంతఁ జెలఁగి తటాకము త్సేరదయ్యె। ఘోరతరసూరకరవార గుంభనమున। శుష్కవనతరు శాఖైకశోధనమున। ప్రబలశో[illegible] ధరా రేణుపరిచయమున। జలవిరహితత్వమునను గ్రీష్మ[illegible] ॥ ౬౯ ॥
వ॥ ఇట్లు సకల ప్రాణిసమాజంబునకు జీవన [illegible] రహితంబగు [illegible] తర గ్రీష్మంబునం బ్రపంచంబునంగల తటినీ తటాక[illegible] పంకావశిష్టంబులు సహార్యక[illegible] ప్రవర్షుక[illegible] బు సంయుక్తంబులు ననవరతాపరాశా మహామరుత్సంప్రేరిత [illegible] న్నజ్వాలా జాలపటపటాత్కార ధ్వనితవేణువితాన కాననంబులును దవసర ధ్వనివిసర సాధ్వసాకులపలాయిత వనలులాయ శివాతరుచర కిరి కరిహరిశరభ శార్దూల మృగాదనాది జంతుసంతానంబును దృషితజన నిరంతర సంద్రృశ్యమాన సలిలశంకా సంపాదక మరుమరీచికావితానంబును నెల్లెడల దురంతంబుగఁ జెల్లె నట్టియెడ ॥ ౭౦ ॥

సీ॥ గోపాలకులు పసిగుంపు నింపుగఁ గానఁ బరిసరభూములఁ గరము నెర
పు। గదుర మేపుచుఁ బేర్చి వ్రేదల మేలగు నాటపాటలఁ బేర్చుచు బంతిగట్టి।
కూడుచు సరసంబు లాడుచుఁ బిల్లనగ్రోవుల నూదుచుఁ గోమరు మిగులు।
వింతలుపచరించి సంతసంబొందుచుఁ జతురోక్తులను బొద్దు జరపికొను
చుఁ। బసుల మఱలించుకొనుచుఁ దారసిక మెసఁగఁ। జలువలీనెడు మ్రాకుల
చాయలందుఁ। గుదురుకొనఁ జేసి వేడుక కొనలుసాఁగ। నందఱాకృడను
మనయ్యాదనునందు ॥ ౨౦ ॥వ॥ యినుండాకాశమధ్యగుండగుడు॥ పంచ
చామరము॥ ధరాపరాగ ముష్ణరశ్మితప్తమై భృశాశుగ। త్వరాప్రదేశ
నిస్వనంబవార్యతన్ జెలంగనం। బరమ్మునం జెలిష్ణుపాద పంకజంబ్రభవ్య
మా। శరణ్యమంచు వేడఁబోవు చందమొందియయ్యెడన్ ॥ ౨౧ ॥ ప
ద్మనాభవృత్తము॥ లోకంబులందీక్ష్ణరోచిప్రతాపాప్తి లోగంగఁ జేయున్
గృశానుండువోలెన్। వీఁకన్ నిరోధింతునంచున్ వెసన్ భాను బింబంబు
పైనేగెనా యూష్మ నాఁగా। జోకన్ ధరారేణువుల్ నింగికిన్ బర్వి సూరప్రభన్
గప్పెఁ దోరంపుఁ జేవన్। దాఁకొన్న మైత్రిన్ మరుత్క్షేపణంబందిధాత్రీస్థలం
బెల్లఁ జీకట్లు గ్రమ్మన్ ॥ ౨౨ ॥ సుగంధివృత్తము॥ అంతట న్మేఘుంగులీను
నంబుదంబులంబరం। బంతసుంతయైన వెల్తి నంపకుండఁ గప్పెనా।
క్రాంతఘోషభీషణంబుగా జగంబులెల్లది। గ్భ్రాంతిఁ జెందఁ దీక్ష్ణ భానురశ్మి
కాముడిందఁగన్ ॥ ౨౩ ॥ భాస్కరవిలసితవృత్తము॥ ఎల్లెడలను మొయిలెం
తయుఁ బేరెన్ హేలగఁ గరకలు వెసధరరాలెన్। వల్లులు నవనవవైఖరి మీ
ఱెన్ వన్యమృగములు జడిచని బాఱెన్। జల్లదనముఁ గనెఁ జాతకపాళుల్
సంతసమునుగనె నాదినిఖిగాళుల్। పల్లవములు సెలఁగెన్ గదురక్తిన్ బల్లన
తతిగనె మదిననురక్తిన్ ॥ ౨౪ ॥ ధరణీధరగతివృత్తము॥ కరువలి గప్పస
గసరుచు దెసలఁగలయ సుడియుచు జవమునన్। బఱువ డిగురిసెఁ బలు
గతుల జడిబలసి పుడమినలుగడలన్। ధరణిధరముల దరిసి యురలెనుదో
రతరముగనుజలములున్। బొరిఁబొరిగమను బొరియపగుళ్లఁ బొరసె
నవిరళజలఘటల్ ॥ ౨౫ ॥ ఉ॥ అంతటఁ గామెఘుంగులు దిగంతర
మంతయు నిండఁ బర్వెది। గ్భ్రాంతిజనింపనంబుధర గర్జనతో డనెమిం

చెవేఁగ దిగ్దంతులు భ్రమఁ బడంగ భయదంబగు పిడుగు ఘనా ఘనంబు
ల । త్యంత కృపీట ధారసన్నుధాతలమంతయు ముంచెఁ జెచ్చెరన్ ॥ ౭౬ ॥
సీ ॥ చతురంబుధులొక్కట సారి పొంగి కడంగి ధరణీతలం బెల్ల దరిసె ననఁ
గ । సమయకర్షకుఁడు విశ్వంభరా కేదారమునకు మెండుగ నీరు నించె
ననఁగ । సర్వాంశుహతిఁ గ్రాగియవనీగతాంబువులు డుకు సైఁపక బైలువె
డలె ననఁగ । విపులనిర్ఝర తాపమపనయింపఁగ నెంచి యప్పతి యుపచా
రమని చెననఁగ । మిఱ్ఱుపల్లంబు లేకమై మెఱయుచుండ । నదులు వనని
ధులొక్కటై పొదలుచుండఁ । దరులఁ దరులను గిరులను బరసి యొరసి । హ
రువు మీర జలప్రవాహములు పర్వె ॥ ౭౭ ॥ అలజడికి నలజడింబడి । వలిబ
ట్టిన ముడుఁగు నవయవంబులు వడఁకన్ । దెలివిడి విడి చిడిముడి పడి । గ
లఁకఁబఱవఁ దొడఁగె మందగహనమునందున్ ॥ ౭౮ ॥ చ ॥ తడిసిన మాపు
దుప్పటులడంబముగా మెయిఁగప్పి చల్వకున్ । వడఁకుచు నొండొకళ్లన
నివారణఁ బిల్చుచు నాల కూటువున్ । డడవుచు దీర్ఘహస్తగత దండము
లంసములందు మోపియు । వ్వడుమఁ బలించి రా సురభిపుంజముఁ జక్కలు
వెట్టి గోపకుల్ ॥ ౭౯ ॥ ఉ ॥ సూరెలఁ గోపకుల్ రహిఁ బశుప్రతతిన్ జనసీ
కఁ గేకలన్ । వారక వెట్టుచున్న ఘనజవంబున బేరెము లెత్తఁ దోలుచున్ । గా
రవు బాపు నక్కపిలఁ గానక విస్మృతిఁ గానఁ డించిదా । రూరి మొగంబు దా
రి జనిరొయ్యన నాఁపిరుండ నెవ్వడిన్ ॥ ౮౦ ॥ సీ ॥ పసిఁగుఁపునకు మే
లు బంతిరై చను దాని భద్రలక్షణములఁ బరఁగుదాని । నవిరళకుశలంబు లల
రించఁగలదాని నంకంపుమేని తోనమరుదానిఁ । గుఱుచకొమ్ములు మంచి
గొరిజలుఁ గలదాని నెలఁనాటి దూడతో నలరుదానిఁ । బతికి ముద్దులు గూ
ర్చు పసనెసంగెడు దానిఁ బటుతరంబగు తెల్వి ప్రబలుదాని । జంపు నెఱిగల
వాలంబు నింపుగులుకు । మోముఁ గలదాని సిరులకు మొదలిదానిఁ । గపిల
యనుదాని పడనాడి కానలోన । వెఱకులను చేగిరయ్యెడ నెఱుకమా
ని ॥ ౮౧ ॥ చ ॥ చనిచని యూరి ముంగల భృశంబగు శంక వహించి యం
జికన్ । వెనుకకువచ్చి కొండఱవనిఁ గపిలన్ వెమకంగఁ జొచ్చిర । వ్వ
నమునఁ జెట్టు చెట్టున ఱవాయి జనింపక తాల్మి డింపకన్ । ఘనముగ నెల్ల

డల్లలయఁగ౯ గడఁక౯ వెసఁ గోపపుంగవుల్ ॥ ౭౨ ॥ వ ॥ అయ్యవసరం
బున ॥ సీ ॥ సరసిజతతి వికాసమ్మాఱ మధుకరోత్కరము తన్ముకుళ
మధ్యములఁ దూఱఁ । గవవీడి కొదమ జక్కవలగుంపులు దారఁ బులుఁగు
బారులు నీడములకుఁ బాఱఁ । జిలిబిలికరువలి చలువ వలించుక మీఱఁ బల్లవాళి
కి రాగమల్లఁ దేర । వెసఁ బటీవిటులపై వెడవిల్తుఁడరు దేర వెలిచవి నెలఁతల
వెతలు దీర । నపరదిగ్గిరికూటహర్మ్యంబునందు । నరుణకిరణుఁడు దన తే
జము పనయించి । కపిలయిడుములఁ గనఁ జాల నిపుడటన్న । పొలుపుఁ దె
లుపుచు బశ్చిమాంబుధి మునింగె ॥ ౭౩ ॥ సీ ॥ పశ్చిమాశావధూ ప్రౌ
ఢస్తనంబులఁ బోలు పొందుకుంకుమపూఁతయనఁగ । ఖరమరీచిమరీచికా
స్పృష్టతన్మణిగళిత మహావలకాంతియనఁగఁ । దరణినిరోధించు దైతే
యమండలి తనువుల దొరుగు రక్తంబనంగఁ । బాంధుల గెలువంగ బయలు
దేరెడు మారులలిత ప్రతాపైకలక్ష్మియనఁగ । నినునిరాకకు వరుణుని
యింటి భిత్తిఁ బరఁగఁ బెట్టిన నెఱమంటిపట్టియనఁగ । నపరదిగ్వ్యాప్తమ
గుచు శోణైకదీప్తి । సాంధ్యరాగంబు వొల్చెఁ బంధ్యమగుచు ॥ ౭౪ ॥
॥ ఉ ॥ గుంపుగ మింట సంజబులుఁగుంబలగంబులు డంబు మీఱనా । డెం
పువగ౯ గులాయములు డెంకులు సేరఁగఁ బాఱనప్పుడా । పెంపుగనుం
గొనంగదగెఁ బెల్లగు ధ్వాంతము కన్నమున్నతో । రంపు నభోం
గణంబు పయిఁ బ్రాకెడి చీకటి కూసలో యన౯ ॥ ౭౫ ॥ చ ॥ వదలని
దోషసంతమస వైఖరిఁ జూడఁగ నోడి కాంతిసం । పద కెదరోసి యా
మ్యమణి పశ్చిమనీరధిఁ బడ్డఁ దద్ద్రయం । బెదఁ గలఁ పంగనందునికి నెంతయు
మానియనంతవీధికి౯ । జెదరిన వాఃకణంబులన జెల్లెన భోంగణవీధిఁ దార
కల్ ॥ ౭౬ ॥ సీ ॥ చదలు పైఁ దలికొప్పు సవరించు నెపమున । నెఱయస
డల్చి పెన్నెఱులనంగ । సమయవిటైక సంగమకాంక్ష రేమించుఁ బోఁ
డిగట్టిన నీలిపుట్టమనఁగ । విచ్చు మొగ్గగు వేఁడి వేలుపు నెమకెడు క్రవ్యాద
కోటిమై కాంతియనఁగఁ । బ్రొద్దునుగ్గి యంబుధిఁ బ్రుంగఁ దోఁత్రొడ నెగసి
క్రందుగఁ బ్రాముపొగయనంగఁ । గడఁగి బెగడొదవించి దిక్కందరముల
నిండి వెలికుబ్బి బ్రహ్మాండభాండమెల్ల । గలయనగ్గలముగఁ బర్వి విలయగ

తిని, గటికిచీకటిమించెవెక్కసముగనూర ॥ ౭౭ ॥ వ॥ అయ్యెడనయ్యెడ
విరియెల్లఁగ పిలఁదఁబసి తొలి నడలి కడుబడలి చీఁకటిఁ దలివెడగులగుచునం
దఱొక్కెడ గుమిఁగూడి కంటకశర్కరాశోష బాధితపదయుగులై తెన్ను
జాడఁదిన్నఁగ నరసి నడఁబడ నసుగుల దారిసడచుచు సురభి మణిగనంబ
డమికినోడయుండడిగిన నెవ్వఁడు పుననోడువు భారమను వారునుగహనం
బున విహరించునపుడు పెడదారింబడి దుర్గమారణ్యంబు సొచ్చిఘోర
మృగద్విడాహారంబై యులందురి యసువులు వాసెనో యనువారును ।
నగుచు మదిఁగలఁగి యలుకుచు నిరులయగ్గలిక కళుకుచుఁ జీమ చిటు
కుమన్న నలుదెసలరయుచు సద్దేనియులివు చెవులు సోకనచ్చోటుదా
రయుచు నెల్లెడల బరయుచుఁ గ్రచ్చఱ గిఱుకఁ గ్రమ్ముఱుచుఁ బలుతెఱం
గులఁ గ్రుమ్మఱుచు నెయ్యదికనంబడిన గురుతుగ డగ్గరుచు బెడమఱుచుం
బోయిత్రిమ్మటనలసి మేనులుసొలసి వేదురునొందినట్లు మోదంబుదక్కి తా
ల్మిగ్రుక్కి వెక్కసంబగు మనంబులతో మందపొంతనున్న వల్లవులఁగలసియు
న్ననిరి॥ ౭౮ ॥ క॥ మనమునననుదినమునుదన । కనికరమున కెడగ ధవుఁడుక
డుమునుమనుపఁ । దనరెడిమనకపిలయువ । చ్చెనె తెలియగఁ జెప్పరయ్య
చెలికాండ్రారా ॥ ౭౯ ॥ వ ॥ అనుటయు నగ్గలంబగు దిగులుమనంబు
లనెగులుఁగొలుప వెఱపువిడి గోపవంశ భూషణులు చింతాక్రాంతులై
రాలేచటంచు వచింపఁ జెవులకరుచిపుట్టించునమ్మాటలువిని యెచ్చటనెమ
కిననగపడమికినత్యుద్రేక దుఃఖోపేతహృదయులై రంతట ॥ ౮౦ ॥ ఉ॥ ఆక
పిలార్భకుండు కడునాఁకటివేదనకోర్వలేకన । స్తోకరవంబెసంగనఱచుం
వెఱచుం దనతల్లిరామికిఁ । శోకముఁజెందుఁగన్నులనుజొబ్బిలు వార్లవ
ధారలూరబె । న్గాక దురంతమైన యటుగారియఁ జెందు నలందురున్న
దిఁ ॥ ౮౧ ॥ మ ॥ అఱుతంగట్టినపల్పుద్రెవ్వఁగడు నాయాసంబునం లా
గుటల్ త్వఱపుం వెగ్గలమైనలోఁగుబెరయాత్వేదగ్గరందల్లులం । చుఱకం బి
ట్టుగనాగుఁగాకునికిక య్యోరం వెసం జాగున । త్తైఱగేమందు క్షుధార్త
నాదమెసఁగం దేడుం ధరం దీనతం ॥ ౮౨ ॥ సీ ॥ తనతోడిదూడలెం
తయుఁబాలుఁద్రావి యమ్మలచెంతఁ జెఱలాడఁ గలఁగిచూచుఁ । బొట్టనిం

డినయంత దిట్టతనమ్మునఁ బేరెమెత్తెడు వాని పెంపుఁ జూచుఁ। దల్లిచన్నుల
దూటుతఱిపి దూడల బ్రేమమెయి నాకు సురభుల మేల్మిఁ జూచు। వత్సంబు
నెమకంగ వచ్చు తల్లిని జేరఁ బఱువుతోఁ జనుదెంచుతఱిఁ జూచు। వెగడు
పడితల్లి వచ్చెడు వీథిఁ జూచు। పోషకులు ద్రిమ్మరుచునుండు పొలుపుఁ జూ
చు। కడిదివల్వంత నద్దెస గ్గలయఁ జూచు। నెచటనంబారవము విన్న నిఱి
యఁ జూచు ॥ ౧౩ ॥ ఉ॥ జ్ఞానము లేని మానవుని చాడ్పున జాబిలిలే
నిరేయియు। శ్లేనుఁగు లేని నాటివలె నింతిఁ జెలంగని యింటి పోల్కినా।
భానుఁడు లేని వాసరము భాతిరసోక్తులు లేని పద్యము। గ్లానవభద్రలక్ష్మి క
పిలారహితంబగు మందవాల్చెడిన్ ॥ ౧౪ ॥ వ॥ అంత నచ్చటనర
ణ్యంబున ॥ ఉ॥ సంజనుమందఁ బాసి యొకచాయను మేయుచు మేసి
మేసిమా। రంజలు వవ్వగాఁ జని వనాంతరమందుఁ జరించుచుండు వే।
ళంజడినట్టినం దరువులన్నె యుడాచి యొకింత వాన ని। ల్వంజని కోనఁ
గానక నివారణ నా కపిలాభిధానయున్ ॥ ౧౫ ॥ తే.గీ॥ దిగులువడి
కానలోఁ దోఁటి తెఱవుఁ గాడ। జలమయంబయి యుంటచేఁ జనక యొం
డు। పథము పట్టి చనంజనపదముతోవఁ దప్పి దుర్గమకాననాంతరముఁ
జొచ్చె ॥ ౧౬ ॥ వ॥ అంత నచ్చట ॥ సీ॥ ఏచాయఁ గనుఁగొన్న నిఱిసి
ఘుర్ఘురరవాప్తోకంబు లెసఁగించు నేకలములు। నేవంకఁ దిలకింప బావు
రంచు లికించు బెడిదంపుఁ జూపుల పిల్లిగములు। నేయోరఁ బరికింప నెఱచి
కై చెలరాడు బలితంపు కొండముచ్చులుంగిబారు। లేచెంతఁ గాంచిన నెసఁగఁ
బుట్టల చెదల్ బలిమి మెక్కెడు మేటి యెలుగుబంట్లు। నెచటఁ జూచిన నుల
యు కాఱెనుము గుంపు। లెచట రోసినఁ బెనుబాము లెచట గన్న। కణు
జు కూటువు లెచటఁ గన్గొనినఁ దఱుచు। రేచులును గల్గి మది బీతు రేచుచుం
డ ॥ ౧౭ ॥ క॥ ఆపథము మాని యవ్వల। డాపలి యోరణ్యజనం గ
డంగినఁ దెలిపెన్। జూపట్టె నొక్క తెఱవ। ట్లేపునఁ జనసాగె నాసు
హేలాగతితోన్ ॥ ౧౮ ॥ వ॥ అట్లు చనుచుండునవసరంబున మెఱుగు
భయంకర వనచరంబులగు మృగోత్కరంబులం గని కడిందిగ డెందంబున
బెగ్గడిఁ దెసచెడి యొంటిగఁ జిక్కు మదిఁ గడునలజడింబడి మగుడఁ

తెలివొంది సర్వభయాపహంబగు శ్రీహరిధ్యానంబు ప్రాణావనంబని తనమనంబున నిట్లని ప్రస్తుతించె ॥ ౯౮ ॥ చ॥ జగములనెల్లఁ గుక్షిని డిచంద్రదినేశులు గన్నుదోయిగా | నెగడవటచ్ఛదంబు పయినెమ్మి బరుండి మొకండు గాఁగనె | మ్మొగమున నవ్వుదళ్కొలయముద్దగు కందుతనమ్ము మీరఁ బెం | పుగ మనునాదిపూరుషుఁడు భోగిశయానుఁడు నన్నుఁ గాచుతన్ ॥ ౯౯ ॥

(*) దశావతారస్తవము. (*)

జలజభవుండు గూర్కుతరిఁ జాపలబుద్ధి శ్రుతిప్రపంచముల్ | బలభుజుఁడర్థిదొంగిలియభంగురతన్ జలరాశిడాఁగ బ | ల్చెలమున రక్కసుం గెడపి చయ్యన బ్రాజదువుల్ విరించికి | న్నొలిదయివాఁడనీగుఘనమీనవిభుండొగి నన్నుఁ గాచుతన్ ॥ ౧౦౦ ॥ మ ॥ అలబర్హిర్ముఖ యామినీచర సమూహంబర్థిదుగ్ధాంబుధిన్ | జిలుకన్ గవ్వపు గట్టుగ్రుంగ రహిఁ జేజేబువ్వనవ్వేల్పుమూ | కల దన్పన్ మది నెంచిమించి సకటాక్షస్మేరవక్త్రాబ్జుఁడై | మలక్రిందం గమఠాకృతిం బొలుచు పద్మానాధునిం గొల్చెదన్ ॥ ౧౦౧ మ ॥ కులశైలావళితోడఁ గూడ బలిమిం క్షోణీతలం బెల్ల న | గ్గలికన్ జుట్టి జగంబుఁ గైవసముగాఁ గైకొన్న బంగారు కన్ | బొలదిండిన్ బరిమార్చి యుర్వరఁ గడుం బొల్పొందఁగాఁ జేయు న | బ్బలియున్ వృద్ధవరాహదేవునిఁ గృపాపారీణునిం గొల్చెదన్ ॥ ౧౦౨ ॥ మ ॥ భువనక్షోభముగాఁ గుమారుఁ గడు బాముల్వెట్టుచున్ శౌరినీ | సవిధస్తంభమునందుఁ జూపుమని యాస్తంభమ్ముఁ జేవ్రేయనుద్భవమై | దుర్మదరాక్షసుం జమరి భక్తశ్రేష్ఠుఁ బ్రహ్లాదుఁ గం | దువతోఁ బ్రోచిననారకేసరినిఁ గొల్తున్ భక్తి దైవారఁగన్ ॥ ౧౦౩ ॥ మ ॥ కటుచేష్టోయుతుఁడై సురప్రకరముం గారింప వైరోచనిన్ | జటులోద్ధత్యనిరాస సన్నహనభిక్షా కైతవస్ఫూర్తిచేఁ | బటువాక్ప్రౌఢిని వేఁడి మూఁడడుగులన్ బ్రహ్మాండమున్నిండు నే | వ్వటుదేవావనలంపటుం జయపటున్ వర్ణింతు నశ్రాంతమున్ ॥ ౧౦౪ చ ॥ పితృచరనుక్రియా చరణభీషణకైతవ మారమేదినీ | పతులఁగుఠారధారహతిఁ బంచతనొందఁగఁ జేసి యస్రమా | తతగతిఁ దర్పణంబిడి

౧౧౬॥ చ ॥ ఒడలువిదిర్చి లేచి సవిధోన్నతభూజ నికుంజవాటిలో । ద
డవుచు నల్లడల్లలయ దర్పమునన్ గనుచూపు మేరయూ। నెడమునఁ
జూచె విభ్రమవహించి నికుంజములన్నెలంగుచున్ । వెడనెడసాధ్వసం
బుఁ బరివేదనఁబొంచెడి యాపుఁజేవతోన్ ॥ ౧౧౭ ॥వ॥ అనినవిని శౌ
నకాదులుసూతు నవ్వలి వృత్తాంతం బడుగుటయు ॥

ఆశ్వాసాంతము.

ఉ ॥ సారసరోజరాజి జయసాంద్రరుచి స్ఫుటసన్నిరీక్షణా ।హారతుషా
ర శారద నవాంబుదహీర యశస్సులక్షణా । ఘోర తమోవికార పరి
ఘూర్ణితదుర్భరపాపమోక్షణా । సారసగర్భముఖ్య త్రిదశప్రతిపాలనపు
ణ్యావీక్షణా ॥ ౧౧౮॥ భుజంగప్రయాతము ॥ అమరపోషణ యన్యభీషణ
యార్త లోకభరేషణా । కమల లోచన కార్యసూచన కామితప్రదసూ
చనా । కమలనాయక కల్యదాయక కల్పితాంబుజసాయకా । నమి
తపాలన నవ్యశీలన నైజపద్ధతిఖేలనా ॥౧౧౯॥ క ॥నిగమాంత పథవిహ
రణా । నగధరదనుజౌఘదమననందితసుమనా ।ఖగగమనరమారమణా।
జగదఘచయసంప్రశమనసాత్వికసుమనా ॥౧౨౦॥

గద్య ॥ ఇది శ్రీహయగ్రీవ పదారవింద మకరందపూరిత మనఃపాత్ర
కౌశిక సద్గోత్ర వీరరాఘవార్యపుత్ర సరసకవివర్య శ్రీనివాసార్య ప్రణీతం
బైన కపిలా చిత్రకాయోపాఖ్యానంబను పుణ్యైతిహ్యంబునందుఁ బ్రథ
మాశ్వాసము సంపూర్ణము.

శ్రీరామాయనమః.

శ్రీహయగ్రీవాయనమః.

ద్వితీయాశ్వాస ప్రారంభము.

క॥ శ్రీరాజిత నిజవక్షా। కారణ జన్మప్రకార కల్యఘహరణా।
ధీరజనోత్కరభరణా। వీరాహిత విజయనిపుణ వేంకటరమణా ॥ ౧ ॥
వ॥ అవధరింపుము తొల్లి శారదామనోహరుఁడు నారదున కవ్వలిక
థావిధానంబు నిట్లని వక్కాణించెనని సూతుండు శౌనకాది మునుల
కిట్లనియె ॥ చ ॥ అటువలెఁగాననొంటినడ యాడఁగ నక్కపిలాభిధాన
న। క్కటిక మొకింత లేక పులి కట్టలుకన్ గనియాడఁబోకమి। క్కుటము
గ సంతసంబెఁద దగుల్వడ నప్పొదరింట్ల మాటునన్ఁ। గుటిలతఁబొంచి
పొంచి చనెఁ గొబ్బున నిబ్బరమైన తేఁకువన్ ॥ క॥ చెంగటి కేగి భళాయి।
వెంగలి పులు దిండి మొకమె వెఱపించెనన్। భంగంబుఁ జెందవలసెన।
భంగభుజా బలుఁడనయ్యుఁ బసియఱపునకున్ ॥ ౩ ॥ ఉ ॥ ఆమహనీ
యుఁడైనవిధి యాకలిఁదీర్పఁగ నేఁడు నాకునీ। యామిషమిచ్చె నంచు
మదియందు ముదంబును జెందియెంతయున్। బ్రామినవైరమొప్పఁగ
నభంబద్రువన్ వెసనాచన్ తోడనే। భీమజవంబు నందుమికి బిట్టుగఁబ
ట్టెనునావుకుత్తుకన్॥ ౪॥ క॥ కట్టలుక నీడఁబోవక। గిట్టిపసిగళంబునోట
గీలించివెసన్। దిట్టతనంబునఁదనదగు। పట్టునకుం గొనిచనియెనుబసిఁ
దన్నిక్కొనన్॥ ౫॥ చ॥ తనపొదరింటఁ జేరిచిపదంపడి యావునుడించి యెం
దుఁబో। ననువగు నీకునిప్డని మహారుషితంబయి వంటయింటఁజొ। చ్చి
నశోకంబవై తివిఁకఁ జెల్లితి నీరుధిరంబుఁద్రావి మ। త్తునిశితదంతఘా
తములఁ ద్రుళ్లడఁగించి పలంబు మెక్కెదన్॥ ౬॥ క॥ చూచితి బహుదివ
సంబులు। వేచియుఁ బులుదిండులదిను వేడుకతోడన్। గాచితిఁగానల

రాసన । మాచాపలమడఁపఁగడఁగియధికాపేక్షన్ ॥ ౭ ॥ క॥ నేఁడేమిపు ణ్యామోచే । కూడెనువాంఛితము మనముఁ గుదుటంబడియెన్ । బోఁడి మిఁగ్రొవ్వెననినుదిను । నాఁడొదవెనుమొదవకొదువనయముగఁదీరెన్ ॥ ౮ ॥ క॥ పొలడిండిమెలఁగుపొలమునఁ । బులుదిఁడిచెలంగి యఱువఁబోయినమేలే । చిలువనివసించుపుట్టకు । పొలుపొందగ నెలుకచన్న పోలికిగాదే ॥ ౯ ॥ ఉ॥ ఎంతటిక్రొవ్వుగల్గినను నింతభయంబునులేకమాదృశాత్యంత భయంకరంబగుమహార్భటిఁజేయ నలంతిగాఁగనీ । కింతటబోవనెట్లగు రహిన్బసిదిండికడిందిపోటరుల్ । సంతసమొప్పఁగాఁబశువులన్బడవై చెడుకాననంబునన్ ॥ ౧౦ ॥ ఉ ॥ కాననభూమిలోఁదిరుగఁ గామనమొప్పెనెనీదుచిత్తమం । దూనినధైర్యమేమొయిది యొప్పదటంచెఱుకెట్టుమానితో । మానితికానియివ్విపిన మార్గమునంబడి మాదృశాలికిన్ । దానకమైనయిచ్చటికి దర్పముతోనిటువత్తువేభళీ ॥ ౧౧ ॥ క॥ నీకాయువున్నని టకున్ । దేకయెవిధి మనుచునిన్నుఁ దెచ్చిన పిదపన్ । బోకయెటుగల్గుజముని । ల్బ్రాకటముగఁజొచ్చిమఱల వచ్చుటఁగలదే॥ ౧౨॥ గీ॥ అహహానేఁడేమిసుదినంబొ యాకటఁగడు । బడలికృశియించునాకునిప్పట్టునందు । ప్రాణములునిల్పవిధిదెచ్చె రమణనిన్ను । నాయురన్నంప్రయచ్ఛతి యనుటబొంకె॥ ౧౩ ॥ అనుచువెండియు ॥ ౧౪ ॥ చ॥ చలముబలంబుమైబెనఁగి చంపఁగఁబూని మెఱుంగుఁగన్నులిం । గలములుగ్రకల్గఁజూచికడు ఘూర్ణమమర్షమెసంగనార్చిలో । నోలసెడుసంభ్రమంబున దయోన్నతియున్వలిఁబర్వఘోరదం । ష్ట్రలునిగుడంగజేసె ప్రకటంబగు క్రౌర్యమవార్యమైతగన్ ॥ ౧౫ ॥ వ ॥ అప్పుడుసేయునదిలేక॥ తే,గీ ॥ మొదవుకడుబీతు దనయెదకొదవుచుండ । విడువుగలుగమి మదికింతవిదితమైన । చెలఁదివలఁబడి మడియుమక్షికము భంగి । నాయువెంతయుఁ దుదిముట్టెననుచుఁదలఁచి॥ ౧౬ ॥ క॥ చిత్తముహరిపదచింతా । యత్తముగావించి కడునుదాత్తవినీతిన్ । దత్తరమొంగక యంజక । మెత్తఁబడక వెండియును సమీచీనమతిన్ ॥ ౧౭॥ ఉ ॥ కందనిమేనితోసిలుఁగు గాననిడెందముతోడ నశ్రువు । ల్జిందని క

గ్గవన్నెలయు లేరుచితో వినయుఁ బెంపుతో । గ్రందునసన్న గిల్లి వెతరా ల్పడనట్టి యెలుంగుతో భయ । స్పందము జెందకన్ మహితచాతురి నిట్లనె ధేనువంతటన్ ॥ ౧౮ ॥ చ॥ చిరతరధైర్యసాహసవిశేషములం దెవరైన సాటివ । త్తురె తగనీకెటన్ గరుణ దొలఁకఁగఁగావుము దేవకోపవి । స్ఫురణముఁ జూపఁగాఁదగునె పూరిమెసంగుచు దేహయాత్రఁ బెం । పరియొనరించి దీనత నహస్సులు వుచ్చెదు నన్ను సన్నతీ ॥ ౧౯ ॥ ఉ ॥ వైరముని సునున్నె అపబాఁడియె వ్యాఘ్రకులావతంసనీ । ధీరత కోడుమేరువును దృష్టికిలోగునురుద్రుంఁడేనునీ । బారికి నెంతదాన ననపాయదయా పరిపాకమేర్పడన్ । గూరిమిఁగావు నన్ను వధకుందగుదాన నె సత్కృపామతీ ॥ ౨౦ ॥ క ॥ సరసగుణాఢ్యయహింసా । పరమోధర్మ యనునీతిపలుకున్ వినవే । దురితాపాదనకృత్యము । దొరఁగుటకర్తవ్యమనుచుఁ దోచదె మదికిన్ ॥ ౨౧ ॥ క॥ నాయట్టిహీనజంతువు । నీయెడఁ జంపుట ప్రతాపమిలలో వెలయున్ । జేయఁగమూలంబగునే । వేయేటికిఁ జంపకుండవిడువుము నన్నున్ ॥ ౨౨ ॥ తే,గీ ॥ కడుఁ బ్రతాపభరంబున గండుమీఱి । నిముసమున సత్వములనెల్ల నిగుడఁ జేతు । వేకతమయున్న ననుఁ జంప నెంతవలయు । నవని పిచ్చుకఁ గూల్ప బ్రహ్మాస్త్రమేల ॥ ౨౩ ॥ మ॥ అనినన్ ద్వీపిమహోక్షుధన్ వఱలు నే నానిన్నుఁ బోనిత్తు నీ । ఘననీతుల్విన నేల మాకు నెఱుగాఁ గావింపడేఁ గోవులన్ । వనజాతాసనుఁ డిట్టి పలుకలను మున్వంచించెదో యానిసీ । మును పేనాఁడు మనెన్బసుల్ పులులచే ముక్తంబులై యుద్ధరన్ ॥ ౨౪ ॥ వ॥ అనిన నక్కపిల యిట్లనియె ॥ తే,గీ ॥ పృథివిమండలిజీవులఁ బెంపుఁగదుర । సృష్టియొనరించు నలువ యుత్కృష్టరీతి । నన్నుఁగల్పించి నీకశనంబుఁ గాఁగఁ । దొలుత వ్రాసిన యా వ్రాలు దుడువవశమె ॥ ౨౫ ॥ సీ ॥ సింగంబులైనను భంగంబుఁ లొందవే భవదీయవిక్రమ పద్ధతులకు । నేనుంగులైనను బీనుంగులై పోవె! భవదీయ విక్రమ పద్ధతులకు । శరభంబులైనను పరిభవం బందవే భవదీయ విక్రమ పద్ధతులకు । ఘన ఖడ్గ మృగ సముత్కరమైనఁ బాఱదే భవదీయ విక్రమ పద్ధతులకు । ధరణి ననుఁ బోటి హీన సత్వం

బు లెల్ల । నడరు దవశిఖి బారికి మిడుతలట్లు । తక్కఁ గల జంతువు
లు రావు లెక్కకైన । భవదమోఘ పరాక్రమ పద్ధతులకు ॥ ౨౬ ॥
తే,గీ ॥ పుడమిపై జంతుకోటులు పుట్టినపుడె । చచ్చుటధ్రువంబు దా
నికిఁజడియనేల । వసుధ జాతస్య మరణంధ్రువమ్మటంచు । వేత్తలగువా
రు బల్కుటవినమె యెపుడు ॥ ౨౭ ॥ తే,గీ ॥ క్షితిని జీవులుపుట్టుట గి
ట్టుటెల్ల । విధికృతంబయియుండంగ వెఱవఁదగునె । యెన్నఁటికినైనఁజ
చ్చుటయే నిజంబు । తొడిమయూడినబండిలఁ బడకయున్నె ॥ ౨౮ ॥
క ॥ విశదమతి స్ఫురణంబున । దిశలెంచఁగఁబల్కుదునిఁక దృఢవాక్ప
టిమన్ । బశుపతి కాద్రయనిత్యా । నిశరీరాణియనుమాట నిశ్చయము
గదా ॥ ౨౯ ॥ సీ ॥ మనియెనేజాతుండ మహియెల్లనొక్కంట నేలు
మాంధాతృ మహీవిభుండు । బ్రతికెనేపాలివోక క్షితినెల్లధర్మము లా
టినయమ్మను త్ర్యావరుండు । చిరకాలముండెనే జీవంబువిడువక పృధుబ
లాధికుఁడైన పృధునృపుండు । శాశ్వతుండయ్యెనే సకలాంతరీపము లా
లయనేలిన కృతవీర్యసుతుఁడు । నట్టియసమాన భుజబలోదగ్రులైన ।
వారుద్రెళ్ళిరిగాదె నావంటిదాని । కెక్కడి చిరాయువీమేను హేయమై
న । నిరయభాజనమగు దీనిఁదొరఁగవలదె ॥ ౩౦ ॥ క ॥ ధరణిపయిజీ
వియాయుః । పరిమాణము దీరినంత పరిపతితకళే । బరమగుఁదగధర్మ
స్య । త్వరితాగతియనెడు నుడువు తథ్యముగాదే ॥ ౩౧ ॥ క ॥ చేతన
ములదండధరుని । కేతనమునకేఁగఁ జేసి క్షితి బుట్టించున్ । ధాతయ
నల్పమనీషా । పేతుండై జీవికొచటఁ బెట్టినుబ్రతుకున్ ॥ ౩౨ ॥ వ ॥
మఱియునీశరీరంబు శాశ్వతంబుగాదు యమస్యకరుణానాస్తియనెడువ
చనము వినమె యెల్లప్రాణులుం జాకుండమనుట దుర్లభము పుట్టినది
మొదలు గిట్టునంతదనుక రోగాదిపీడితంబై సుఖంబు లేని జీవనంబున
వర్తిల్లు నుదరపోషణంబునఁ గాని మననేరదు క్షుత్తృషాతురంబై రజ
స్సత్వ తమోభిభూతంబై కామక్రోధ మదమాత్సర్య లోభ మోహం
బులంబడి యవ్యక్త చేతస్కంబై పంచేంద్రియ వ్యాపార పారీణతనీ
షణాత్రయంబుల కగ్గంబై నిరయ కష్టభాజనంబై బెనుపొందు దీనివి

డుచుటకుఁ జింతించు వారు వెడఁగు లగుదురు ॥ 33 ॥ చ ॥ ఘన
తర రోగ వాధఁకా సఖంబగు దేహము పైని వాంఛచే । మనుట
దియెంతకాలమిది మంటికిఁగాదెభరించుటెల్లనీ । తనువిలనీరబుద్బుదవి
ధంబునఁగాలమువచ్చినంతదీ । రనువగపేల దీనికయి రూఢిగఁజెప్పెద
నాలకింపుమా॥ 3౪ ॥చ॥ ప్రకృతి శరీరముల్నిరయ భాజనముల్దగవీనిఁ
బాయుటే। సుకరముదీననాఁకటను జొక్కెడునిఁక దనుపంగమేలగుఁక ।
వికలమనస్కుతఁక దనువు వేరొకభంగిఁదొరంగి మంటిలో । నికినెఱవీ
గనేఫలము నెక్కొనువ్యాఘ్రికులావతంసమా ॥ 3౫॥ ఉ॥ చింతయొకిం
తలేదుమదిఁ జెందినవేడుక నిత్తుమేనినా । వంతయు సంశయంబు వలద
య్యమదీయపలాతిథేయముఁక । సంతసమొప్పఁగాఁగొని ఘనంబగు నా
కలిఁదీర్చికొమ్మునా । కంతటఁనబ్బుఁ గోర్కెలు భవాంబుధి ౘదాటఁగవ
చ్చుఁజెచ్చెరఁక ॥ 3౬ ॥ తే,గీ॥ నీకునశనంబుగాఁగఁ నస్తోకసౌఖ్య । పదవు
లందంగఁ బాత్రమైపొదలఁగలను ।పరమునందెప్డుదేవసంభావనీయ। న
గుదుక్షుధితునిఁ దన్పుటయలఁతియగునె॥ 3౭ ॥తే,గీ ॥ దానములలో
న నాత్మప్రదానమెన్న । జన్మసాఫల్య మొందంగ సాక్షిగాదె। క్షుధిత
సంతర్పణముతోడ క్షోణినన్య । మేదియును దీటుకాదని యెఱుఁగవల
దె ॥ 3౮ ॥ క॥ హేయంబగు నీకాయము । బాయుటయేసుఖము దీ
నిపై వాంఛలిడఁక । శ్రేయంబులేమిదెల్లము । నీయాజ్ఞకు నగ్గమైతి ని
క్కముగాఁగఁక ॥ 3౯ ॥ ఆ,వె॥ అదియటుండనిమ్ము నల్పప్రజ్ఞానిధి । వ
గుదువీవెఱుంగనట్టినీతి । కలదె సర్వధర్మనిలయతనర్తిల్లు । నీకుఁగఱఁ
పఁగలనె నీతులేను ॥ ౪౦ ॥ క॥ నామనవి యొకఁడుగలదది । ప్రేమమె
యిన్వినఁగవలయుఁ బెద్దయుదయచే । నేమనియడిగెదవా మనీ ।సామ
తాద్వీపివంశ సారససవితా ॥ ౪౧ ॥ తే,గీ ॥ ఏనుజనియించి పెక్కే
డుటెలమిగూర్చు । వంశవర్ధను తనయునిఁబడయనేర । కిట్టివంజతనంబు
నన్నెట్టుపరముఁ । గందునని మదినఱఁగొరఁగుందిమఱియు ॥ ౪౨ ॥ క॥
నాయట్టియభాగ్యకుసుతుఁ । జేయనువునఁబొడమునను చు నెంతయువగ
తో । రేయుంబవలునుగుత్సా । మేయంబగు మదిఁగలంగి మిడుకుచు

మాటల। నమ్మివిడుచు టెట్లుపిదప నగుబాటుగదా ॥ ౬౩ ॥ ఉ॥ నేరుపుమీ ఱఁగాఁదలుచు నీతులువల్కి బెడందఁబాసి పో। నారసికాదె యిట్టు లడియాసల నిచ్చకమాడెదో భళీ। యూరక నిన్నుఁబోవిడుచుటొప్పున చావునుదప్పి వెండియున్। జేరుదువే యిటెన్నటికి జీవముతీపగుఁబ్రాణి కోటికిన్ ॥ ౬౪ ॥ తెలిసియేటికివత్తు విద్దెసకుమఱలి। ప్రాణసంరక్షకై తత్పరతఘూని। యిలను నెంతవిరక్తచిత్తులకునైన। చావునకునొప్పుకొనుట యసత్య మరయ ॥ ౬౫ ॥ క॥ లోకమునన్ాత్మరక్షణ। కైకికురించుటది నైజకార్యముదలఁపన్। నీకల్లపలుకునమ్మఁగ। రాకున్నది నిన్ను విడువరాదని యనుడున్ ॥ ౬౬ ॥ మ॥ అను నామాట వినంగ నావు గడఁకన్ హాయేను సత్యవ్రతం। బునకుం దప్ప నొకప్పుడున్ హరిహారాంభోజాసనుల్ సాక్షిగా। నినుడబ్బంబుల మేలుకొల్పుటకు మున్నే వత్తునీ చెంతకున్। ననుఁబుత్తెమ్మిది నమ్మునమ్ముమని మానంబొప్పఁగాఁబల్కినన్ ॥ ౬౭ ॥ ఆ,వె॥ పులియనాదరమునఁ దిలకించిహాయిది। యేటిమాటలంచు నేవగించి। కనులనిప్పులొలుకఁ గ్రన్ననఁగనుఁగొని। యనియెఁ గపిలతోడఁ జెనఁటివృత్తి ॥ ౬౮ ॥ క॥ ఎన్నెనిబొంకవచ్చును। మున్నుగఁబరియందుఁబ్రాణముల్గాచికొనన్। దిన్నని మాటలపసబల్। చెన్నెసఁగెడువాని నమ్మఁజెల్లునె యెందున్ ॥ ౬౯ ॥ ఆ,వె॥ పుడమిఁ బశువుబుద్ధి కడుగర్హితమటండ్రు। పసరమునకు నీతిభావమున్నె। విసువఁజేసెదేల విషమంపువార్తలఁ। జెవికిఁ జేదుగాఁగఁ జెనఁటితోడు క ॥ ౭౦ ॥ క॥ నావుడుఁగపిలయు నిష్ఠుర। భావము వెలిబర్వఁజేయు వ్యాఘ్రమునుడుగున్। గావరమును వినివినయ। శ్రీవెలయఁగ సత్యఫణితిఁ జెచ్చెరఁబల్కెన్ ॥ ౭౧ ॥ క॥ నిటలాక్ష సమానప్ర। స్ఫుటభీమాకారదివ్య శుద్ధాచారా। పటుతరబలదుర్వారా। కటకటనా ప్రతినవినుము శౌర్యముమేరా ॥ ౭౨ ॥ క॥ వేఁకరమేటికినిటువే। పోకకునీకొర్కెఁదీర్తుఁబుచ్చుమునన్నుఁబ్రౌ। స్వీకమెఱయంగనేసార। దోకిటప్రల్లదములాడ దోసమునైపన్ ॥ ౭౩ ॥ క॥ కుంభిని నన్నృతైకపాపి। రంభులకైహికము మఱి పరంబునుగలదే। శుంభత్కలుషఫలంబగు। కుం

భీషాకాఖ్యనరక కూపమగఁబడుఁగ్ ॥ ౨౩ ॥ చ॥ తనువుదిరంబుగాదిదిస
తమ్మని నమ్మినవారు పామరుల్ । వినుమనృతంబునంగలుగు వేఁకరమేటి
కినాకుదీననా । ఘనతరపాతకంబు నొడిఁగట్టఁగఁజాలభరంపు తెంపు
తో । మునుకొనిబానఁజేసెదనుబూనికమైననుమానముంచకర్ ॥ సీ ॥ష
డ్రసోపేతాన్న సంతర్పణముకన్న డంబైనసత్యవాక్యంబు మిన్న । య
తులాశ్వమేధాది యాగకోటులకన్న డంబైనసత్యవాక్యంబుమిన్న । శ్రు
తిపాఠనుతఘనస్మృతి విచారముకన్న డంబైనసత్యవాక్యంబుమిన్న । గం
గాదితీర్థావగాహనంబులకన్న డంబైన సత్యవాక్యంబుమిన్న । హరిహ
రాలయ నిర్మాణమనుపమాన । వనము లుంచుట జలపూర్ణ ఘనతటా
క । ములనుద్రవ్వుటకన్న పెంపునుఘటించు । డంబుగలయట్టిసత్యవా
క్యబుమిన్న ॥ ౨౬ ॥ తే.గీ ॥ క్ష్మాతలంబున సకలధర్మములుసేయ । స
త్యనిర్వాహకత్వము సమము గావు । తగనసత్యంపు వార్తలఁదగులు
ధర్మ।వైపరీత్యంబుఁ బోలుపాపంబు లేదు ॥ ౨౭ ॥ క ॥ సంశయము వల
దుపలభు । గ్వంశాంభోరాశి చంద్ర వదలుమునన్నుఁగ్ । వంశాంకురము
గుసుతునీ । త్యంశమ్ముఁలఁదేర్చి కడురయంబునవత్తుఁగ్ ॥ ౨౮ ॥ తే.గీ॥అ
ట్లురాకుంటినేని నాయానవినుము । ధరణినెవ్వరుఁజేయని నిరయమున
కు । నగ్గమైసర్వకాలంబు నగ్గలంపు । నఘఫలముఁ బొందుదాన న
య్యమునిమ్రోల ॥ ౨౯ ॥ వ॥ అని మఱియు నిట్లనియె ॥ క॥ పరధన
దారాపరుఁడును । సారదోకియుపక్షపాతి సుందరియువతిక్ । పరిణయ
మై వాథఁకమున । దొరఁగిన వాఁడొందునట్టి దోసముఁ గందుఁగ్ ॥
॥ ౩౦ ॥ సతతామషుఁ డిరువుర । సతులఁగ్ విధికృతముగను బొసంగఁ
గఁబెంపైన్ । మతిహీనతనేకవధూ। రతుఁడగుపీఁడియుఁగనునిరయము
వడయుదుఁగ్ ॥ ౩౧ ॥ క॥కారణములేకయన్యులఁ । గోరడములనాడు
వాఁడుఁగుత్సితుఁడునుహిం । సారతుఁడన్యాయవ్యవ।హారప్రియుఁడొందు
నట్టి యఘముచెనయుదుఁగ్ ॥ ౩౨ ॥ తే.గీ॥ ఇలనపస్మారివిద్యావిహీను
దీను । నర్థిని గురూపి భిక్షుని నంగహీను । రోగి వృద్ధునిఁ జపలు వి
రాగుఁదెగడు । నతనివలెఁబాపచయముల ననుభవింతు ॥ ౩౩ ॥క ॥ఇ

చ్చునెఱదాతవలె నే। యిచ్చెదనని నుడివి పిదప నీకను లోభ్యం। బ
చ్చుపఱుచు వానిక్రియన్ । బెచ్చుగుకలుషాబ్ధిలోఁగ భిల్లునఁబడుదుర్ ॥
॥ ౮౪ ॥ క॥ కనిపెంచినట్టి జననీ । జనకులఁ బోషింపమియు నసాధుల
మైత్రిన్ । మనుటయుఁగలకష్టునివలె । ఘనమగు వృజినంపుఫలముఁ గ్ర
చ్చఱఁగుడుతుర్ ॥ ౮౫ ॥ క॥ ఆలివలనికూరిమిమై । జాలిలవమునిడ
క ననుజసముదాయంబుర్ । దూలంగనిల్లువెలువడఁ । దోలుమహాపా
పియఘముఁ దొరయుదువంతన్ ॥ ౮౬ ॥ క॥ భోజనమువేళఁదనతో।
నోజమెయింగుడుచువారి కుఱవుగనిడకన్ ।దాఁజవిగలయవిమెక్కు న।
భాజనునివిభాతిఁబాప బహులతఁగాంతుర్॥౮౭॥ ఉ॥ కన్నియనిత్తునం
చు నెసకంబగు నచ్చికలిచ్చి యట్టులీ । కన్నిరసించునక్కరటి గ్రామ
ముదత్తముసేసిపంటనె । క్కొన్నయెడన్ దురాశనదిగోరెఁడి బల్గొఱక
ర్థి వేఁడఁగన్ । గన్నెఱచేయునమ్మొఱకు గాంచెదు నక్కొలకగ్గమయ్యె
దన్ ॥ ౮౮ ॥ చ॥ పసదనమిత్తునంచు నెఱవాదితనమ్మున నప్పనంబు
లన్ । బొసఁగఁగఁజెప్పి కార్యముడివోవక వేనెఱవేర్పవానికిన్ । దొసఁ
గొదవించునంచకుఁడు దొయ్యలినిచ్చలు నేవరిత్తుగన్ । గసఱుచుమో
దుచుండుకొఱగామిడిమానిసి పంకమందెదన్ ॥ ౮౯ ॥ క॥ విసువక
యేప్రొద్దునుగై । వసమైవర్తిల్లికొలుచు వారికిజీతం । బొసఁగక యెంత
యు జీదఱఁగసరెడియొరపిడివిధంబు గనుజేద్వుదుర్ ॥ ౯౦ ॥ క॥గు
రుసతినిఁ దండ్రిసోదరు । గరితను మాతులినిధరణికాంతునిపొలతిన్।బి
రుదివియకన్న నెలతుకఁ।దరమెన్నకకవయుమొఱకుతరమునఁజెడుదుర్ ॥
॥ ౯౧ ॥ తే,గీ॥ అవని గోహత్య బ్రహ్మహత్య శిశుహత్య । భ్రూణహత్య
యు స్త్రీహత్యపొరినొనర్చు । పాతకులుగనుపాపంబుఁ బడసిచిరత । ర
ముగ జముపీటగోడనారతముఁగుడుతు ॥ ౯౨ ॥ చ॥ ఆనదల సొమ్ము
నాచికొనునట్టి గరాసుబుఋణంబుదీసిదా । వెనుకనుదీర్పనట్టి యవివేకియు
సాధులనేచుచేరజం । బునునడిదారిగంపనిడు మోఱకుతీరున బాపపం
కమం । దునఁ బడి బ్రుంగుదాన హరిత్రోడుగ వచ్చెద వీడు నన్ననన్ ॥

॥ ౯౩ ॥ శా॥ ఆమాటల్వినికొంతసేపుమదియందమ్మైవిచారించిహా । యే
మేమీయిటులానలుంచుకొని నీవేగంగవేతూఱదా । సేమంబేగతిఁగల్గునీ
కునిటకుం జేరంగనేమ్రగ్గితే । మోమోడ న్నినువీడనంచుఁ బులి బల్
మూర్ఖణంబుగాఁ బల్కెనన్ ॥ ౯౪ ॥ వ॥ అనినఁ గపిలమఱియునిట్లనియె॥
క॥ ఏజీవితాశనినువిడి । పోఁజూచెదనంచు నెన్నఁబోకుమమదిన। వ్యాజమ
హా తేజోవి। భ్రాజిత వ్యాఘ్రాన్వవాయ రాజబిడౌజా ॥ ౯౫ ॥ చ॥ స
నకసనంనాది మునిసంతతి యెవ్వని యంఘ్రిపద్మసం । జనితరజోలవం
బుల వెసన్ దలఁదాలుచుఁ బేర్మినయ్యనం । తునిఁబ్రఱ వేల్పుకూటువుల
తోఁ దులయంచువచించుకూళచా । డ్పున దురితంబు పాలగుదుఁ బో
యటుక్రమ్మఱిరాకతక్కినన్ ॥ ౯౬ ॥ చ॥ అనియకలంక వాక్ఫణితి
నాడిన నాఁటినప్రేమస్వాంతమం । దెనయుడు నింత మెత్తవడియె న్బలి
యత్తెఱఁగల్లనన్ మనం । బునఁగని ధేనువిట్లనియెఁ బోడిమిఁదిన్నని మా
టపొందునన్ । గనికరమించుకంత గలుగంగను దేఱుగడైననేర్పునన్ ॥
॥ ౯౭ ॥ చ॥ సైరణసేయు మయ్య యిఁకసౌమ్యగుణంబును బూనుమ
య్యనీ । కోరికదీర్తునయ్య మదిఁగొంకకనందగఁబంపుమయ్య యీ। వే
రముదక్కుమయ్యయనబ్బులికెంతయుఁ బేర్మిసంతసం। బారఁగ వెన్న
యట్లు హృదయంబుగఱంగెఁ దొఱంగెఁగోపమున్ ॥ ౯౮ ॥ చ॥ చిఱ
చిఱునన్నచూపులును జేగురుమోమును బ్రట్టిదంపుని । వ్వెఱగును గొ
ల్పునూర్పులును వీఁకయుఁబోవిడి తాఁప్రసన్నతన్। జిఱునగవంకురింపద
యచేఁపెడు మాటల నిట్లనెన్ గడున్ । గఱుదుగనబ్బురంపు సెసకంబు
గఁబల్కితిగాననమ్మితిన్ ॥ ౯౯ ॥ క॥ దక్కినతొడుకులవేల్మిడిఁ । జ
క్కెఱయుక్కెగఱమెక్క సత్వమునకునా।కక్కటిక మొదవెనీయెడ। న
క్కటవైశంబతీర్చియరుదెమ్మనఁగన్ ॥ ఆ॥వె॥ సైంహికేయుముక్త చం
ద్రరేఖయపోలె। గరుడముక్తనాగకాంతవోలె । కలుషజనవిముక్త ఘ
నపతివ్రతవోలె । వ్యాఘ్రముక్తయగుచు వఱలె సురభి ॥ ౧౦౦ ॥ చ॥
విడివడిచిత్తమందలరి వేగమ లేచికడుం బ్రపత్తితోఁ । దొడుకల చిత్ర

కాయునకుఁదోరపుబత్తిఁ బ్రదక్షిణంబులన్ । గడుకొని మూఁడు తేపలె
సకంబుగఁజేసి నమస్కరించినా । యొడయఁడపోయివత్తునని యొయ్య
నఁబల్కఁగ మంచిదంచనెన్ ॥ ౧౦౨ ॥ క॥ ఆలాగానతిఁగైకొని । చా
ల ముదంబందిగిడ్డి చనఁదలఁచినచో । నేలయునింగియుఁగనఁబడ కోలిఁ
గవిసి యిరులుభ్రమము నొసఁగెనుమదికిన్ ॥ ౧౦౩ ॥ క॥ తఱుచు టి
రులయగ్గలికకు । వెఱచఱచియు మఱలధైర్యవిశదస్మృతిఁదె । ప్పిఱిలిన
లుగడలు రోయుచు । నిఱియుపాదలనడుమఁ జనఁగనెదఁదలఁచునెడన్॥
॥౧౦౪ ॥ చ॥ నెలఁగనుతూర్పుబోటికినినెక్కొనుదాహృదవేళపాండిమం।
బొలసెనొ మోమునందనఁగ నొప్పెనుదొద్దెసఁ దెల్పుతోడనే । తెలివి
డిఁగాంచె దిక్కులును దేటపడెన్ ధరమిఱ్ఱుపల్లముల్ । చెలగి చకోరి
కల్ మదిని జెందినవేడుకఁ బొఱెనింగిపైన్ ॥ ౧౦౫ ॥ సీ॥ మునుతొ
లివేలుపుమూఁకలు జేజేలు పాలవెల్లినిఁ జిల్కపడయువెన్న । రిక్కకూ
టువునేలు నెక్కటికలిమిచే జగమెల్లవెలయించు చలువలదొర । శేఁ
బోఁటితోడ గారాఁబుమీఱఁగఁగూడి మిన్నంది మెఱసెడివన్నెకాఁడు ।
తనపుట్టుతఱిఁగన్న తండ్రినిమెండుగ నుబ్బించునేర్పునఁ బ్రబ్బుమేటి। క
డలిరాకూతు మగనికినెడమకన్ను । సిరికిసైదోఁడుకల్వలచెలిమికాఁడు।
జాజిపూదూపుఁ జేఁబూను జాణమామ । చందమామ వెలింగెతొల్ప
కీయందు ॥ ౧౦౬ ॥ క॥ అపరిమితసత్యసువ్రత । నిపుణతవఱలెడికపి
లకు నిక్కపుఁద్రోవన్ । విపులముగఁజూప వేల్పులు । కృపనెత్తిన ది
వ్వెయనఁగ నెసఁగెశశిరుచిన్ ॥ ౧౦౭ ॥ వ॥ వెండియు నయ్యిందుమం
డలంబునుండి దండిగఁ బొడముపండువెన్నెలపిండునిండుపాలకుండగర్భ
గోళంబు చందంబున బ్రహ్మాండభాండాంతరాళంబు వెలయింపఁ గోరని
కోరికలీరికెత్తినట్లు వారకచంద్రికాపూర కందళంబుల గళంబులబంటి
గెంటకమెక్కియుక్కమిగిలి పక్కరలప్పళించి కుత్తుకల్నిక్కించి మిం
చు చకోరవారకంబును తదవసరంబునఁ దెఱపి లేకమరుఁడు విరిశరం
బులఁ గుప్పలుగురియఁ జొఱుకుచుఱుకున నెఱకులంటి నివ్వెఱపడి తె
ఱపుమఱపునఁ దెఱకువమఱచి పరిపరితెఱంగులగు పల్లఱువులపెలుకు

ఱి సుఱసుఱ స్రుక్కి పతివిరహాభరంబుల నుఱియుచుఁ గుఱుఁగటనున్న సరసులనెరయు తమ్మియాకుల మాటునడాఁగు రథాంగస్త్రీ సందోహంబును హిమకరరుచిపటలంబు రోదోంతరంబెల్లఁ గ్రిక్కిఱిసి తఱుమ దిగ్భ్రమంబున నెందునుంజను వలనెఱుంగక చిక్కువడి కుఱుచవడి పంచబంగాళమై వనతరుచ్ఛాయసముదాయంబుల బాసటఁ దదైక్యంబగు తమోనికాయంబుననగు బహుళతుహిన సంజాత శైత్యోపశమాపదేశంబున రసాకుశేశయాక్షి మెయినిండఁగప్పిన చలువదువ్వలువ చెలువునఁగేవలావదాత కాంతింజెలంగిన ॥ ౧౦౭ ॥ తే. గీ. ॥ పట్టపగలందు గనఁబడుభంగిఁ ద్రోవ । నెట్టయెదుటను నగపడనట్లెచూచి । దిట్టతనమునఁ జనసాగితేకువమెయి । దారిఁబడి యావుపోవనా దారియందు ॥ ॥ ౧౦౮ ॥ క॥ అఱుముకొని యెల్లయెడలన్ । దెఱపియొకింతయును లేక దిక్కుదెలియకన్ । వఱలెడి కంటకలతికల । యిఱుకటపుం ద్రోవలందు నేమఱకుండన్ ॥ ౧౦౯ ॥ సీ॥ పున్నాగకేతకీ పూగభల్లాతకీ మరువకమాలాతమాలములును । జంబీరపిచుమందజంబూశమీ శాల్మలీవీరతరుదంతధావనములు । కురువకకదళికాకోవిదారకపిత్థ తాలరసాలహింతాలములును। దింత్రిణీగుడపుష్ప తిందుకాశోకమాలూరవటప్లవలోధ్రికములుఁ । బనసకైడర్యపాటలీ భద్రదారు । వకుళతినిశకరీరశిందుకములొక్క । మొగినిగ్రమ్మినయట్టులమూఁగియున్న । దుర్గమారణ్యమునబీతు దోరయకుండ ॥ ౧౧౦ ॥ వ ॥ ఇట్లుచనిచని దుర్గమారణ్యంబు నిర్గమించి యెల్లయెడల నల్లిబిల్లిగ నల్లిముల్లంబులగు తావుల్లంబుపల్లవింపఁ బల్లుగఁజల్లుచునందందయందంబుగఁ గ్రందుకొనియానందంబుఁజెందించుపూఁబొదలనడుమంబొంపిరివోవక నింపుపెంపుమవ్వంపుఁదలిరుజొంపంపుగుంపులంగనుంగొనుచుఁబుడమిపడఁతియొడలఁ గడలుకొనిమించుముత్తెంపుసోగలసంచున నఱుఁగారదోరయక ముంచికొనుచుంచు నీటికందళంబులు చిందకుండఁ బొందుగనిలుపఁ బొంకంబుదుఱఁగలించుగరికి యంకురంబుల మొసఁగ నెసకమొసఁగ నెట్టనదిట్టతనంబున మట్టుమీఱి చుట్టికొను శశకనికరంబులం జూచుచు లవంబయినలివదరుగని

జవంబునంబోవుచు ॥ ౧౧౧ ॥ ఉ ॥ ఆవనిలోనఁబోవుతఱి నావునకుం
బువుతావులోజనం। భావనచేసె నాఁగఁబవమానమనూనమనోజ్ఞతాగు
ణం । బావహించఁగవీవ ముదమూరఁ గుమారకుఁజేరనేగుచుం । బావన
మైనఁజబ్బులికృపాపరిపాకము సంస్మరించుచుం ॥ ౧౧౨ ॥ తే.గీ ॥ ఇ
నుమయసాఁకాంతసంయోగమెనయుటకును । జనెడియనువునఁగపిలదూ
డనుగనంగ । నరుగువైఖరియొప్పె భూధరమునకును । వానగురియంగఁ
జనుమహావారిదమన ॥ ౧౧౩॥ సీ॥ గోనబైన నెమ్మేనిమినమిన ల్దొనఁకాడఁ
గోమరైన గంగడో ల్లునిసియాడ । నిడుదయాలాంగూలముడివోక వి
నఁగాడ మురువైన గొరిజలుపుడమినాడ । జానైనజానుగుల్ సరవిఁ
గొమ్ములఁగూడఁ దిన్ననికనుదోయి తెలివితోడ । నొప్పైన పొదుగున
నుబ్బిపాల్దొనఁకాడ నెమ్మోముసిరులతో నెయ్యమాడఁ । మనము సంత
సమునుగూడిమాల్మినాడఁ । బోసఁగనుల్లంబులోఁబేర్మి యెసకమూ
డ । సురగవివశిష్టు చెంతకు నరుగుజాడఁ । దొడుకుపఱుగునఁ జనుదెం
చెఁగోడుకుఁజూడఁ ॥ ౧౧౪ ॥ క ॥ ఆగతినావున కిడుమలు । రాగమ
నంబునకునెట్టు రహియొప్పెనోయ।ట్లాగమనమువత్సముపై । రాగసహం
బగుట కతన రంజిలి యొప్పెన్ ॥ ౧౧౫ ॥ చ ॥ పొసపొసఁ గాంచెఁ
గట్టెదుటఁ బొంపిరివోవని యాకటన్ గడున్ । వనట నెలుంగురాల్చ
డనవారణ తిన్నని గొంతుతోడనే । పెనయని యారవంబున మహీస్థలి
పైఁ దగఁదూలుచుంచున । య్యనుగుఁ గుమారకున్ మదినిసాదర మో
దము పెంపుచెందఁగన్ ॥ ౧౧౬ ॥ క ॥ కనియెనగానని కూరిమి ।
యెనయఁగఁ జెంగటికిఁ జని యహీన మగుదయన్ । గొనసాగించుచుఁ
జేపెన్।జనుపొడుగునఁ బాలుచాలఁజాలుకొనంగన్ ॥ ౧౧౭ ॥ చ॥ అటు
వలెఁదల్లిచెంగటికి నంచితభూరి దయాస్వభావలం । పటయయిరాఁ
గవేగ రహిపాటిలు చిత్తము నుత్తలంబుపో । నిటునటు లాఁగికొంచుఁ
గడునేకటమై పయిరాచికొంచు వే । గుటగుటఁ గ్రోలెదుగ్ధముల్లుఁ
గొంకక యాఁకటి దూఁకలింకఁగన్ ॥ ౧౧౮ ॥ క ॥ కడుపారఁద్రావి
యట్టుల । నొడలాఁకఁ దల్లి యెదుట నొయ్యన మురిపెం । బుడివో

వకనిలువంబడి । కడిదిగఁ గన్నీరునించి క్రన్ననసురోన్ ॥ ౧౧౯ ॥ క॥
అమ్మా యిమ్మాడ్కి నరున్ । ముమ్మరమగు దాపమునుంచి పోయితివయనీ ।
కెమ్మెయి లేనట్టున్నది । సమ్మా యెటనుండి యిపుడు జొచ్చితి యిటకున్ ॥
॥ ౧౨౦ ॥ తే. గీ॥ అనుచు నిట్లార్పు విడిచి హాయనుచు మిగుల । నేడ్వఁ
దొడఁగిన నోదార్చి యిట్టులనియె । కపిలదుఃఖభ[illegible]ద్రదఁగడలుకొనఁగ ।
నయనగోళంబులను నీరు బయలువెడల ॥ ౧౨౧ ॥ ఉ॥ అయ్యలు సంజ
యుందు వనమందున మందను బాసి దవ్వులన్ । దియ్యని మేఁత మేయుతఱి
దిక్కులఁ జీఁకటి గ్రమ్మఁగా ఱుమ । బ్బొయ్యన నింగి నిండి జడియాడని బా
డుటయింత లేక పె । న్దయ్యము వీఁక బిట్టడర దాఁగితి నందొక యారమందు
నన్ ॥ ౧౨౨ ॥ ఉ॥ ఆసమయంబునన్ గడమయావులు నాకెఱుకింత
లేకని । త్రాసముఁ జెందియూరిదెస దారిబడింబడి పాఱె నేను నా । యా
సమునం దదంతికమునందున నుండినఁ గాఱు చీఁకటుల్ । మోసము
గాఁగ నన్ను వనిముప్పులఁ ద్రిప్పులఁ బెట్టె నేమనన్ ॥ ౧౨౩ ॥ ఉ॥ ఆయి
రులందు నూరిదెసకై చనుదేరఁగ దారిదప్పియే । చ[illegible]నుబోవఁ దోఁచక
దోసంగులకిల్లగు కానలోనఁ జిం । తాయతచిత్తవృత్తిఁ జననాదటఁ గట్టి
డులైన బెబ్బులుల్ । పాయక యుండు నొక్కెడను వార్యభయంబునఁ గూఁ
తవెట్టితిన్ ॥ ౧౨౪ ॥ క॥ అందొకయెడఁ బొందుగఁ గును । కొంచెడి
పులియులికి లేచి యుద్ధతగతినా । చందముఁగని చంపఁగ మదిఁ । జెందిన
కుతుకమునఁ బట్టి చేర్చెఁ దనపొదన్ ॥ ౧౨౫ ॥ క॥ ఆలాగు చేర్చిన నుఁగ
ని । వేలాగుల పౌరుషోక్తి విసరంబులచేఁ । దూలంగనాడి హింసకు । నా
లోచింపంగ వినయహారి ఘ ఱితిగన్ ॥ ౧౨౬ ॥ చ॥ బహువిధధర్మమా
గణముల భంగురతన్ దగఁ జెప్పినంత దు । స్సహమగు లోభమొప్పననుఁ
జంపఁగ నొగ్గిన వెండియున్ దయా । వహమగు నట్టులన్ మఱల వచ్చెద
నంచు రమాధినాథుపై । రహిమిగులంగ నానయిడి రాఁగలిగెన్ మఱి
నాకుఁ బుత్రకా ॥ ౧౨౭ ॥ శా॥ నీకై యేనటు బాసచేసి యిటకున్ వే వ
చ్చితిన్ నీవున । స్తోకంబైన మనీషతో వినయసంశుద్ధిం బ్రవర్తింపుమా ।
లోకంబుల్గొనియాడ సత్యరతితో లోలత్వమున్ మాను మీ । శోకంబు న్వి

డనాడుకూడుశుభముల్ సొంపారుపెంపేర్పడఁగ్ ॥ ౧౨౮ ॥ సీ॥ బా
ల్యమౌఢ్యంబుచేఁ బరవత్సములతోడ వాడిమైఁదగఁ గ్రుమ్ములాడఁబోకు
మంజులశాలికా మండలిలోఁ జొచ్చి దొంగవైకడఁగి మేయంగఁబోకు।
చిరకాలమునునిన్నుఁ జేపట్టిపోషించు ఱేనిపైవలిమీఱిజేగఁబోకు।తోడి
వారలనెల్లదూఁకలిగొనఁజేసి కీడొందవందఱిలాడఁబోకు। లాఁతివారల
బొడగన్న నీతిమాలి। బెదదవాటించు చేఁతలకడరఁబోకు।సైరణయు
మఱిసోకార్చ్చాతురియును। నడఁకువయు నెప్పుడేనియు విడువఁబోకు॥
॥౧౨౯॥ క॥ మనకొలముచుట్టములతో। నెనసిమనుచునుండుమెప్పుడేమ
అకుండఁగ్। ఘనతవహింతువుదానన్। వనటయుడుగుమింకఁబోవవలయు
దనయా॥౧౩౦॥వ॥అనియిట్లుకపిలాచరితంబుసెప్పినవిని శౌనకాదులుసూ
తుఁదర్వాతివృత్తాంతంబడుగుటయు॥చ॥ సరసగుణాఢ్యశాశ్వతయశఃపరి
పూరితసర్వలోకది। గ్వరసుకిరీటరత్నకళికారుచికందళచుంబితాంఘ్రి
తా।మరసకృపాధురీణనతమస్కరిపోషణమంజుభాషణా।ధరపరచక్రహ
స్తతల దైవతశేఖర యిందిరావరా ॥ ౧౩౧ ॥ సుగంధివృత్తము ॥ సా
రసారిహారిసుప్రసన్నసమ్యగాననా। సారకీర్తిరుజ్జ్వరస్తసౌరధారణీరుహా।
ధీరవారరక్షణైక దివ్యభవ్యరోచనా।కారణావతారదీనకాండభూ వి
కర్తనా ॥ క॥ ౧౩౨ ॥క॥కమలాకరవల్లీలస। దమలాంగసురావనీజ య
తులిత తేజా।కమలాసనపూజితపద।కమలాకమనీయరూపకమ్రాలాపా॥

గద్య ॥ ఇదిశ్రీహయగ్రీవ చరణారవింద మకరందపూరిత మనః
పాత్ర కౌశికసద్గోత్ర వీరరాఘువార్యపుత్ర సరస కవివర్య శ్రీనివాసా
ర్యనామధేయ ప్రణీతంబైన కపిలాచిత్రకాయో పాఖ్యానంబను పుణ్యే
తిహ్యాబునందు ద్వితీయాశ్వాసము.

సమాప్తము,

కపిలాచిత్రకామోపాఖ్యానము,

తృతీయాశ్వాసము.

క॥ శ్రీకమనీయోరస్థ్సల । పాకారిప్రముఖదేవభరణధురీణా। సాకల్యదయాపాంగ । శుభాకరకలిహరణవేంకటాచలరమణా ॥౧॥ వ॥ అవధరింపుము తొల్లి శారదామనోహరుఁడు నారదుని కవ్వలికథావిధానంబు నిట్లనినుడివెనని రోమహర్షణిశౌనకాదులకు మధురిమధురీణాలాపగుంభనంబుల నిట్లనియె॥ ౨॥ ఉ॥ ఆతఁడే తల్లిపోవలయు నన్నది నెమ్మనమందుశల్యమై। పాతుకొనంగఁగుల్చుఁడటుపాదములంబడిదుఃఖవేదనన్। గాతరనేత్రుఁడై వెరవుఁగానకక్రాఁగుచునమ్మచెల్లఁబో। చేతఁజికంబుఁజేసెవిధి చిన్నతనంబుననిట్టులక్కటా॥ 3॥ చ॥ అనిపరిదేవనంబడరనాఁగియహోననుడించిపోవనీ ।మనమది యెట్టులొప్పె ననుమానమొకింతయులేదెశైశవం। బునఁగడుఁ జేలదైయెవగచు పోఁజని నుల్లరమైన నేఁగిఁద్రో। చినఁగొలగాదెయిక్కడిది చెయ్వులుగల్గునె యెట్టివారికిన్ ॥౪॥ తే,గీ॥ పసితనంబుననున్నట్టి పాపఁదొరఁగి। పులులచేనికి నెఱయయి పోయెదనని।యాడఁజెల్లునె నీకునొండనఁగనేల। కడకునన్నిట్లుచెడఁజేయఁదొడరితిగదె ॥౫॥ ఉ॥ నోములుపెక్కునోచియొమ నోరథసత్ఫలమయిననన్నుగా। రామునఁబెంచుజోలివిడి రాయిడిఁబెట్టిచనంగఁజూచెదే। ప్రేమినపేమిఁ యేగతిని భంగముచెందెనో యమ్మచెల్లయిం। కేమననేర్తు నీయెదుట నింతలువచ్చుచెఱుంగనైతినే॥౬॥ చ॥లలితవ్రతోపవాసవిధులంగడఁగాంచియనేకహాయనం। బులుతప మాచరించినను బొల్పుగఁగంటివికంటివిప్పితం।బులువడయంగనావలనఁబోఁడిమిఁగాంచఁగనోఁచనైతివే। యలవడనేగతిన్ననుదు నాయువుమాలినయమ్మబిడ్డనై॥౭॥ ఉ॥ తల్లియుఁదండ్రియుంగలిగి తత్పరతంత్రత పేర్మిఁ పెంపఁగన్। బెల్లగుసంతసంబుగను బిడ్డలభాగ్యమె భాగ్యమిద్ధరన్। దల్లియుఁదండ్రిచన్నయెడఁదక్కటిచుట్టములట్టుమంతురే। యెల్లిదమాఁజూమీ బ్రతుక దెల్లర

లోనగు బాటుపాటిలన్ ॥౮॥ సీ॥ ననుఁగడుపారఁగాంచిన నీయెదుటనొ
క్క నాఁడింపుగులుకనాటాడనైతిఁ । బుట్టినమొదలు సొంపుఘటిల్లనొక
నాఁడు గరువంబుదైవార ముఱియనైతి । నీప్రాపు సతమని నెమ్మిఁగ్రమ్మఁగ
నొక్కనాఁడొక్కపోఁకుదినంగనైతిఁ । దోడిదూడల నీవు చూడ నొండొక
నాఁడు చిఱుతనబిల్లలఁ జెలఁగనైతిఁ । బేర్మినొకనాఁడు నీయుద్దఁబ్రద్దతడవు
ఱెందమలరంగ మెఱవడిఁజెందనైతి । నహహ నాదగు దౌర్భాగ్య మవని
యందుఁ । గలుగ దెవ్వరికైన నిక్కంబు జనని ॥౯॥ చ॥ మనుగడఁ గానకొం
టి దెస మాలి నెగుల్దగులంబు గాఁగఁ దూఁ । కొని నవయింప నింపెడలి కోరి
కలూరకరిత్తయై చనన్ । దినములనెట్టు పుత్తుఁగడు దీనతనిన్ బెడబాసియ
క్కటా । కనికరమింత లేదుగద కట్టడియవ్విధికుల్లమందునన్ ॥౧౦॥ మ॥
అనిడగ్గుత్తికచొత్తిలంగఁగడు దైన్యంబాననంబందుఁదోఁ । పనెలుంగెత్తిక
నుంగవం గదియుబాష్పంబుల్సరిత్సామ్యమై । తొన్నకై వేఁగదాటుంగఁ జూ
పఱకు చేతోవేదనన్నించురో । దనముం జేసెనుమోఱయెత్తికొని వత్సం
బాతిన్ సంపూర్తిన్ గాన్ ॥ ౧౧॥ మ ॥ ప్రవిలాపాతిశయం బనర్గళకరవ
ప్రావీణ్యమై దిగ్గునన్ । జెవులన్ సోఁకిన వేగనచ్చటిపసు శ్రేణుల్గరంబల్ల
ధే । నువువత్సంబును జేరరాఁగ మదియందుద్రాగమేపారను । ద్దవిడన్ హే
తువదేమియేడ్పున కభేదంబొప్పఁగాఁబల్కరే॥ ౧౨॥ మ ॥ అనియువ్వొ
త్తుగఁ బృచ్ఛసేయఁబసియవ్వాలోలచిత్తాబ్జయై । తనబంధువ్రజమాస్థవేఁ
డినమదిందాకొన్నయామాటనా । ల్కనటింపన్వినుపించెఁగానఁబులికిన్
గాయంబునర్పింపని । చ్చినయాబాసను సందియంబిడకయక్షీణానులా
పంబులన్ ॥౧౩॥ చ॥ వనినిటులాన వెట్టుకొని వచ్చినవార్తన్ లెఱుంగఁ బ
ల్కినన్ । వినిసురభుల్మనంబులను విస్ఫురితంబగు సంతసంబులం । గని
రయమారఁ బల్కె నెసకంబున నొకపిలాయిఁ కేలకం । దునకుమనంపుఁ బె
న్నెగులు ద్రుంపవు బల్వెర వాచరించితే ॥ ౧౪ ॥ చ ॥ తమకిడుమల్ఘటిల్లి
నెడ ధైర్యము నేర్పును నూతగొన్చుఁబ్రా । ణమ్మునకపాయమందమిఘుద్ధం
బగునీ చతురత్వముర్విలో । నమరునెయెట్టివారలకు నాప్తులకెల్లముదం
బుగూర్చిప్రే । మమునఁగుమారకున్ననుచుమామదిఁ గోరికలీరికెత్తఁగన్॥

౧౫॥ మ॥ పులిబారింబడితప్పివచ్చితివని పుణ్యంబువాఁ గ్రువ్వమా । కల
వేయింక సుఖప్రలోభమతివై యానందమే పారఁగన్ । నిలుమి చ్చోటఁ బ్రి
యాత్మజుల్ మనుచుచు న్నెక్కొన్న గారంబుతో । సిలుగొందం బనిలేదు
చిత్తమున నిశ్చింతంబుగా నుండుమీ॥ ౧౬ ॥ తే,గీ॥ మఱలిచనఁగవలదు
మాయాననీవింక। శంకఁదక్కియుండు శాశ్వతముగ । రెక్కలందు చంద్ర
రేఖయొప్పెడునట్లు । మానసమూహమందు మసఁగియెపుడు॥౧౭॥ క॥ ఆగ
తీఁయుగ పద్వచనాప్రాగల్భ్యంబేర్పడంగ బల్కినపసులన్। దాఁగనియని
యెన సత్యము । చేఁగలిగెడు నిరయమందిచేడ్పడనేలా॥౧౮ ॥ మ॥ పులి
కాహారమయాదు నిక్కముగ నాపోఱండుమీవాఁడునా। చెలిమిం జిత్తము
నందునిల్పిదయ సంక్షేపంబు గాకుండనా।కలిచే బాములఁ జెందకుండనిఁక
బల్గారాముతో మన్నుఁడీ। చలనంబొందక సత్కృతాచరణ దీక్షాదార్ఢ్య
మేపారఁగన్ ॥ ౧౯॥ వ॥ అనిమఱియునిట్లనియె ॥ ఉ॥ ఆకటివేదనం బ
డలి యార్తినిమగ్నమనోభిభూతినా । రాకనుగోరు బెబ్బులుల రాయ
నిఁ జేరఁగ వేగఁబోవలెన్ । లోకమునందు నొండొకని లోకువచేసినయట్టి
పొమ్మున । స్తోకతనిచ్చగింపగఁడుదోసముగా దెమదిందలంపుఁడీ ॥ ౨౦॥
వ॥ అనుచుఁ దనయనుగుఁగుమారునవలోకించి॥౨౧॥ ఉ॥ బంధులకెల్ల
నిచ్చగొలు పందగువర్తనఁ బూనిపేర్మిఁ బు। ష్పంధయమా ప్రసూనము
లపాఁగెము నాశ్రయమందినట్లుగా।బాంధవమంకురింపఁగ దుబాతిగనుం
డుఋణంబుదీరసం। బంధమునీకునాకెడస భద్రమతిన్ననుపీరిప్రాపునన్ ॥
౨౨ ॥ వ॥ అనిన వత్సంబు మనంబున ఘనంబుగఁ దన్నుగుత్తించుకొను
చుండఁదత్సమయంబున నుస్రములిట్లనియె ॥౨౩॥ చ॥ ఉఱియుచుఁ జిత్త
మందువగ నుస్సురటంచును నూర్పువుచ్చియు । చ్చెఱపన చేట బెబ్బులికిఁ
జేసినబాసలుదీర్పనేలయ । కర్రగొనిబొంకితీవునిజ కార్యపరుల్దముగా
చిక్షాంటకై। యుఱవుగఁ బల్కుతత్సమయయుక్తుల చేఁగొలగన్దు రేధరన్॥
౨౪॥ ఉ॥ బాతిగలట్టులొడ్డకు నపారముదంబొడఁగూర్చి నేర్పుతో । నే
తఱికేయదింపాయదియే యుచితంబుగఁ బల్కిపెక్కులా । నీతులమాన
సంబువెస నీరుగఁ జేసినిజాంగరక్షణం । బాతతనైపుణిన్నలువు నాతఁడె

పోకుశలుండు ధారుణీశ ॥౨౫॥ మ॥ ఒరునోఁ జేయక తానునోవ్వక యనే
ర్పోప్పారు వాక్పారుష్యమ్ము । ముఱిదాకొన్న మనంబుతో వఱలి తా మోసం
బుపాల్గాక పెం । పురహింప న్నిజకార్యతత్పరతమైఁ బోరాని చుట్టంబు
తోఁ । దరమైయొంటమి నందకుండు నతఁడే తత్వజ్ఞుఁడౌఁ బోసుమీ ॥ ౨౬ ॥
ఉ॥ తక్కఁ నసేఁతలందు నన్నృతంబఘమందురు నైజదేహముల్ । దక్క
గొనంగఁ జూచునెడ దాననధర్మము సిందదింతయుల్ । రక్కసిపోలె బె
బ్బులిభరంబుగ నెత్తిన వేళలోఁ గిదా । నక్కఁ నసేయు బాసలనయంపుఁ గొ
లల్ బొరయింప వెన్నఁడుల్ ॥ ౨౭ ॥ ఆ, వె॥ పరఁగఁ దరుణులందుఁ బరిణ
యంబులయందు । విప్రధేనుపోషవిధులయందుఁ । బ్రాణమానధనవిపర్య
యంబులయందు । నన్నృతమాడవచ్చు ననిరిబుధులు ॥ ౨౮ ॥ సీ॥ ధరణిశరీ
రమాద్యంఖలు ధర్మసాధనమని । వలుకు సద్ధర్మమర్మ । మందు నుశ
త్రువై యడరు బెబ్బులి కేలకాయంబునర్పణ సేయయవలయు । సర్వధ
ర్మంబులు శారీరకంబులౌ నామేను విడువ నేమేనికలదె । యిలను దా
నం బపాత్రులకీఁగరాదెందుఁ దలఁపంగ నిదియ సాధారణంబు । గాన పులి
కేలయిచ్చెదీ మేనుగడఁగి । బహుదినంబులు సంతానవాంఛఁ జేయు । వ్ర
తములఁ గృశించి పిదపనీప్సితమువడసి । తివి సుఖంబునను డుమీ తెలుపిఁ
గాంచి ॥ ౨౯ ॥ ఆ, వె॥ కోపి శాంతుఁ జేయ గుహనోక్తులాడుట । శత్రు
బారిఁ దప్పిచనఁగ దలఁచి । సమయమునకువలయు శపథంబులాడుట । యి
లనవశ్యకార్యములు దలంప ॥ ౩౦ ॥ క॥ బలవంతుఁడు పైకొన్నను । సు
లభోపాయమున నెడరుపోకక తగవుల్వ । లికితనుఁ గాచికొంటే । వలఁతి
తనంబంద్రు సుమతివర్గము ధరణీశ ॥ ౩౧ ॥ ఆ, వె॥ తనువు గలిగియున్న
నెనయంగ సర్వధ । ర్మములు సేయవచ్చు మహితలమున । దాని వద
లి ధర్మమూనంగ నెట్లల । వడును దొడుకుమిన్న వలతిఁ వెన్న ॥ ౩౨ ॥
క॥ అబ్బురమగు తేకువ మెయి । బెబ్బులి నుబ్బించి వచ్చి బిడ్డ యెడ దయల్ ।
జబ్బొనరించి పదంపడి । గొబ్బున నెజనఁ దలఁచె దేలొకో యిదిగుణమే ॥
॥ ౩౩ ॥ చ॥ వ్రతములు పెక్కుచేసి యుపవాసములం గృశియించికన్న
యీ । సుతువలనన్ మదిం గొఱతఁ జొన్పక నిచ్చఁ జరింప లేక ను । త్రిత

జనునేమహామతీ॥ ౨౫ ॥ ఉ॥ ఈడంబోవఁగ నానెమంచిసమయం బేపా రుచోనంచుగో। జాడన్ ద్వీపియుఁబాపభీతిసురభిం జంపన్ మనం బ్రొగ్గ మిన్ । దేడన్ నేలసునిశ్చితాత్మ మగుచున్ నెక్కొన్న దైన్యంబుచే । కూడన్నార్వలుకంగ నోడి కడుసంకోచంబదన్ మీఱఁగన్ ॥ ౨౬ ॥ వ ॥ ఇట్లుగొంతతడవేమియుం దోచకూరకుండి పదంపడివ్యాఘ్రిముకపిలకి ట్లనియె ॥ ౨౭ ॥ ఉ ॥ అక్కట యేనుపుట్టినది యాదిగ హింసయె జీవ నంబుగాఁ। బెక్కుదినంబులున్ననియుఁబెద్దయునాఁకలినాఁడు నేఁటికిన్। మిక్కుటమైమెకంబులను మేనులఁబాపుచు మెక్కితీరదీ ।యుక్కువమైన వృత్తియిఁకనొప్పదటం చెదనిశ్చయించితిన్ ॥ ౨౮ ॥ ఉ ॥ పాపప్రసే తహింసయనిపల్కరె పెద్దలునేఁటితోడతూ । త్తాపముదీరునేనినువధం బొనరించితినన్ బసీయిఁకే। నోపనుహింసకున్ ఘన మదోత్కటచిత్తము తోడనిన్నినా ।శ్లేపునజంపితిన్ బసుల నిన్నియటంచును నెన్నఁబోలకన్॥ ॥౨౯॥ఉ॥ ఈకడుక్రూరపుంబనికి నేకరనెన్నఁటికింక ఘోరపం। కాకరమై నహింసయెద యందుభయంబొదవింపఁజొచ్చెన ।స్తోకవివేక హీనమతి తోనొనరించినపాపపుంజముం।బోకడవెట్టిపుణ్యపథమున్ గనకున్కియిఁ కేలగోమణీ॥౩౦॥ క ॥ తఱుచగుతఱుసలితనమునఁ । గుఱుకుఱసేతలకు గడఁగి కొంకుఁదనమువం। దఱలాడిప్రాణికోటుల । నెఱగొంటినికడిది పాపమిదియనియనకన్ ॥౩౧॥ ఉ ॥ నీదగుదర్శనాతిశయ నిర్భరపుణ్య వశంబుచేతనిః। ఖేదముఁజెందఁబాలయితిఁ గీడుదొలంగితి హింసనామ దిం।గాదనితోచెసద్వ్రితముఁగైకొనసిచ్చజెలంగెనింకనీ।వాదుదొఱంగి పొమ్ముసుఖ వైఖరినీనివసించుచోటికిన్ ॥౩౨॥ తే,గీ॥నాతమోగుణమెల్ల నణంగెబహుళ । సాత్త్వికగుణంబు చేపడెసరసలీల । నీస దుపదేశము నఁగాదెనెగడఁగంటిఁ ।బరమశాంతైక భావంబుఁబరిఢవిల్ల॥౩౩॥చ॥అనిన కడిందికొందలము నందుచు గిడ్డివచించెనిట్టుమ।న్ననానరించినన్విడిచిన న్ననుద్ధాననుగానునీకుగా। దనువుఁదొఱంగిసాంప్రతముధన్యతనొందుదుఁ గాకయింకనా । చనుటదికల్లయామది భృశంబుగనమ్ముము కొమ్మునన్న నన్ ॥ ౩౪॥ క॥ ఆపలుకువినియిసీయని । యాపసియిదియేల యిట్టులెం

కపునెరి మూపురంబులక గన్నటియింపగ నిశ్చలాత్ములై । చపలనవీన యానమున సంభ్రమమెంతయుఁదూల్కుచుండగా । నపుడె ప్రయాణమయ్యెపులి యాఁకలిదీర్చెడి కౌతుకంబుతోన్ ॥ ౫౨ ॥ సీ॥ చలిముంచుకొను మంచుజలమంచులవహించు గరికచాల్గొరిజలనఱుముకొనఁగ । దెఱవం దునడడిందఁగరకొందిపరపందు గులుకరాల్చిరుసులై గ్రుచ్చికొనఁగ । దెసలాననెసకాననసమానముగఁ గానముండ్లతో వెలుద్రోవముంచికొనఁగ । గడునిక్కిబయలెక్కిగడుసెక్కినడుచక్కి నరిదిపుట్టలుదారినాకగొనఁగ । ననచియొండొంటితోడఁజిక్కెనియఁబెనఁగి । గ్రమ్ముకొనియున్న ద్రుమాకుల కొమ్మచాలు । లడ్డగింపంగ మదియందునజనరయక । వనమునడుమనబడి వేగఁజనియె సురభి ॥ ౫౩ ॥ వ॥ ఆసమయంబున ॥ ఉ ॥ చీఁకటితప్పచేడియలు సెజ్జలఁబాయనివేడ్కఁ కాంద్రుకున్ । బోకలుదెల్పముచ్చుగమిమూలలడాగఁగ నేగయాత్రికుల్ । ప్రేకఁబ్రయాణముల్ సరప వేళఁగఁబొల్చెనువేఁగుచుక్కబల్ । చీఁకటిఁదోలునయ్యరుణుచేతికళ్ళెదగు వెండికట్టనన్ ॥ ౫౪ ॥ ఆ, వె॥ పులులగములుగున్కఁబొదరిండ్లఁజేరంగ । దపసిగుంపు వేఁగుతరినినదుల । జలములాడనేగ సమయంబుఁదెల్పెడు । నట్టులడవిపుంజులడరసాసె ॥ ౫౫ ॥ చ॥ తొలిదెసఁగాంతిహెచ్చె నలితొయ్యలి కూటువు రేగిదిక్కులన్ । సొలపుగఁబాడజొచ్చెఁగడుసొంపుగఁదామర మొగ్గచాలు మోముల దెరవిచ్చెఁ జక్కవగము ల్లతురన్నలుమెచ్చెనంతరి । క్కలరుచిమాయఁజొచ్చెకల కంఠరుతుల్ వినవచ్చెనంతటన్ ॥ ౫౬ ॥ సీ॥ ప్రథమదిక్కామినీఫాలభాగంబునఁజెలువొందుసిందూరతిలకమనఁగ । తమమనుగ్రహమునుద్వాసనంబొనరింపఁగల్యమాంత్రికుడుంచుకలశమనఁగ । నిశియెల్ల జలధిలో నెలవొందివలిబహిర్ముఖమైనబడబాగ్ని శిఖయనంగ । ముప్వేలుపులునభంబునకేగఁబన్నినబటువుపొందగటుగుప్పటమనంగ । దమముమాయించితుహినసంతతినడంచి । జక్కవలఁగూర్చిఖరకరచయముఁ దేర్చి । దీప్తిఁగొలిపిజగంబులఁ దెలివినిలిపి । పొలుపుమీఱంగఁదొలిదెసఁ బ్రొద్దుపొడిచె ॥ ౫౭ ॥ తే, గీ॥ వకుళపున్నాగ కేతకీముకుళవితతి । మొనలువిరిసిమనోజ్ఞవాసనలునింప । ముదముఁజెందెనుగపిలయూనోదమున

కు । దానిఁగనిపులియెంతయుదయఁజెలంగి॥౫౭॥ తే,గీ॥ అహహదీనిబు
ద్ధినలవియెపొగడంగ। వసుధయందుసత్యవాణియిదియె । కానఁగడుపవి
త్రకాయమైచెన్నొందు ।దీనిఁజంపుజోలిమానువాఁడ ॥ ౫౮॥ఉ ॥ నేఁటి
కిదీనిఁజంపితిననిర్భరమైనక్షుధార్తి-యెప్పుడున్ । బాటిలకుండునేకడిది
పాపముఁజేసితినిన్నినాళులున్ । మేటిశుభాత్మయైనపసిఁబ్రింగియశాశ్వ
తదేహపోషణన్।జేటుఁగనంగనేమిటికిసీయిఁకమానుదునిట్టిచెద్దముల్॥
మ॥ అనియజ్ఞానతుషారసంహతిని దివ్యజ్ఞానసూర్యోదయం । బునఁబో
జోపిపరాత్పరున్ హరిని నంభోజాక్షునధ్యాత్మకున్ । వనజాతాసన ము
ఖ్య దైవతమనో వ్యాప్తున్ దయాస్వాంతు వం । దనము ల్సేసి స్మరిం
చుచుండెను దమస్తాత్పర్య ముజ్జించుచున్ ॥ ౬౦ ॥ చ ॥ అయ్యెడ
ధేను వల్లన భయం బొక యింతయుఁబొందకుండఁదా । నెయ్యము
తియ్యమై చెలఁగు నిండు మదిన్ జని వ్యాఘ్రరాజమున్ । జయ్యనఁ
జేరి యాపాదకు జక్కనినిల్చి మహాప్రియంబుతో । డయ్యకచీరెనిట్లనిక
డంకఁగడున్ వినయంబుతోసఁగన్ ॥ ౬౧ ॥ శా ॥ ఓచిత్రాంగ మహా
పరాక్రమయుతా యోసత్కృపా శ్రీరతా । యోచాతుర్య మనోజ్ఞవా
క్మధురతా యోధైర్యవిద్యాన్వితా । యోచంద్రాతపనవ్యకీర్తి కలితా
యోజ్ఞానపారంగతా । యోచిత్రాంశు సమాన తేజప్రబలో ద్యుక్తక్రి
యాసంగతా ॥ ౬౨ ॥ ఉ ॥ వచ్చితినాఁకటంబడలి వందురు తావకస
న్నిధానమున్ । జొచ్చితిఁజెచ్చెరన్నుఁద్రిశుద్ధమతింభుజియించితృప్తిచే।
మెచ్చిసుఖంబుఁజెందుమనిమేకొనబల్కి- శరీరలాలసం। బచ్చపడంగనీక
ముదమారఁగఁబిల్చెను జిత్రకాయమున్ ॥ ౬౩ ॥ ఉ ॥నిన్నెమనంబునం
దునిచి నెమ్మిగనమ్మితిదిక్కుగాఁగ ము। వ్వన్నెమెకంపువంగడము వాసి
కి వన్నెకునెక్కునట్టుగా।నున్నతసన్మతి న్గొఅత నుంచకనన్ను గృతార్థుఁ
జేయుమా ।యన్నిసుఖంబులందనివియయ్యెనిహంబిఁకనొల్లనింతయున్॥
॥౬౪॥ చ॥ అతులదయాస్వభావ ముఖవార నొసంగిన యాజ్ఞ నొద
లం । జతనమెలర్పఁబూని చనిచయ్యన నాత్మజుబంధు రాజితో ।నతికి
మనంగఁగూర్చి ప్రియమారఁగవచ్చితిమాటమేరకున్ ।జతురమతీననుం

వారణసంగ్రహణంబొనర్పనూ । క్షితమగుమార్గమైతగు శరీరవిముక్తి
కినడ్డుగాక స । న్మతి సెలవిచ్చి పుచ్చుడీక నన్వైన నిందుమనంబు లే
ర్పడన్ ॥ ౪౩ ॥ చ ॥ జరరుజ యానవహించి యవశం బగు దేహము
దుర్బలంబుచే । నిరియగ నెత్తు వడ్డయెడ నీలువుమాలి నిరర్థకంబు
గా । మరణముఁ జెందనేల దృఢమానితమై తనువొప్పు చుండగాఁ। బ
రహిత మాచరించు నది భావ్యము గాదొ తలంపుడీఁ మదిన్ ॥ ౪౪ ॥
చ॥ బహువిళసుఖంబులొందఁదొలి పట్టగుస్వర్గము జెందఁబోలునీ । యి
హామునవచ్చునట్టిసుఖ మింతియుచాలుఁ బ్రతీకముర్దయా। మహితగుణం
బునం జెలఁగి మారిలలేక నెసంగు వ్యాఘ్రిభూ । ర్వహునకునీయఁగామది
దిరంబుగనిశ్చయమాచరించితిన్॥ ౪౫ ॥ఉ॥ అల్పపునాయువై తనరు
నంగముపై స్పృహయేలబొంకినన్ । వేల్పులసూయ ద్రోతురిల వేదురు
నొందగనెన్నిమేనులన్ । డాల్పఁగఁబోలునోపిదపదానికినం జెద సత్యయు
క్తిచేఁ। బొల్పగుపారసౌఖ్యముల బొందిముదంబుదయింప నుండెదన్॥
॥౪౬॥ఉ ॥ అనలముచల్లనైన నిఖిలావనిగ్రుంగిన మేరమీరి వే। వనధు
లువొంగినన్ రవియు వారిజవైరియుఁద్రోవదప్పినన్। మునుముగ ఋషు
ముల్పడిన మాగిదిశాధిపులడ్డమైననా। చనుటయెనిక్కమింకమదిచా
లఁగనమ్ముఁడునెమ్మిగ్రమ్మఁగన్॥ ౪౭॥ క॥ అనుటయుమదిఁగడునలజడి। బెన
చినగతిఁబెరుగఁబసులు విసికిమఱియునే । ర్పునబలికెనిట్లటంచును। ముని
ప్రాణమువిడువఁదగునె పులియాఁకటికై॥ ౪౮ ॥క॥ ఇదియాత్మహత్యగా
దో। విదితంబుగఁదలఁపుమదినివేగిరపడకన్। బొదలెడివిధికృతముగఁజా।
వదిజీవులకెల్లధర్మమైతనరారున్॥ ౪౯ ॥ చ ॥ అనిననిజప్రయత్నమున
కాకగఁబల్కినయాలమాటలన్ । వినియిటువల్కె బెట్టుగను వీరిడినేన
నుమాన్పనేటికిన్ । వనజభవుండునడ్డముగవచ్చినఁగ్రచ్చరఁబోకమాననీ।
వ్వటదొరంగియుండుఁడీఁగవారకనాదగుబొట్టెమన్పుచున్ ॥ ౫౦ ॥ క॥
ఎన్వమగందొలిబాముని। బొసఁగినదుష్కర్మఫలముఁబొందితినిందున్।
మసలనుబుద్ధిఃకమా। నుసారిణి యటన్న మేల్మినుడువసదగునే॥ ౫౧ ॥
వ॥ అనుచు॥ చ॥ కపిలకడంకఁజెండ్లికరు గంగమికించెడుదానివీఁకబిం।

మతియైనయప్పాల సుదిండికి నీగతిమేనటంచుబోఁ। గుతుకముసెందనే
ల కడుఁగ్రూరపుసేతకుఁ జొత్తువేయికన్ ॥ ౩౪ ॥ ఉ॥ అచ్చఱలందు రం
భవలె నాపగలందు నగంగయట్లు పెం। పచ్చవడంగమాగమికి నాటి
పదంపడి యెల్లిదంబుగా। నొచ్చెపుసేతకున్న దుకకూకువఁగొంటికులంబు
వారికిన్। బుచ్చడికందనంబిడెడుఁబోయికనీచను బెల్లనారయన్॥ ౩౫॥ ఉ॥
అక్కటికంబు లేనిపులియాఁకటికింగబళంబవైననే। మెక్కెడుదానఁగల్గు
ఫలమెయ్యదిమాకెఱుఁగంగబల్కుమా। తెక్కలియైమెకంబులనుదీపుర
మారవధించుదానిచేఁ। బొక్కుచునీవుచాఁగచుఱువుచ్చకమానునెమా
మనంబులన్॥ ౩౬॥ శా॥ ఆముష్మన్నెమెకంబుచేఁబడకదీర్ఘాయుష్యవై
వచ్చిబ। ల్లేమంబందితి మెప్పుమాకిదియనీ చేడ్పాటు మాకీడుగా। రా
మింపారఁగుమారుతో ముఱియుచున్ రాగంబుదై వారఁజే। తోమో
దంబున నుండు సంతసమునన్ దొల్కాడు మాగోష్ఠియున్ ॥ ౩౭ ॥
క॥ అనవుడు కపిలయొడంబడ। కనియెసురభిపుంజమున కనన్యచతుర
తన్। వినయనయాలాపంబులు। దనరఁగ శ్రవణహితమగు విధంబుగని
టులన్ ॥ ౩౮ ॥ ఉ॥ కొంచెపుసౌఖ్యసంపదలు గోరి యనిత్యశరీరకాం
క్షులో। నుంచినవారికింపయిన యూరటమాటలునామనంబు భేదించు
నెయాడితప్పనిదితీరమిగా మదినెంచితింబులిన్। వంచనసేయనోపనిఁక
వారకనాకిటునేర్పనేటికిన్ ॥ ౩౯ ॥ క॥ ఎన్నిదినంబులుబ్రతికినఁ। బెన్నె
గులగుచావుఁగనుట పృథివినిజంబౌ। నెన్నమెయి దిరమెనిత్యం। సన్ని
హితోమృత్యువనెడి చాటువువినమే॥ ౪౦ ॥ క॥ కఱుదుతనంబుడివోవఁ
గ। జఱభివలెనసత్యమాడి సరిబడనియఘం। బఱముకొన ననదపోలి
కి। నుఱియుచు నిరయంపునూత నుఱుకఁగనేలా ॥ ౪౧ ॥ క॥ విశదమగు
చువిభవోన్నై। వశాశ్వతయనియెడునీతివార్త జగతిపై। దిశలెంచఁగఁగొ
ఱలదెయమ। వశమైవర్తిల్లుతనువు వలసన్ మేలే ॥ ౪౧ ॥ క॥ పొసఁగం
జేసినపాపపు। గసటుఁగడిగికొనఁగధర్మగంగాస్నానం। బెసఁగెడు౯ త్ర
వ్యోధ। ర్మసంగ్రహాయటన్న నీతిరహివినలేదే ॥ ౪౨ ॥ చ॥ వితతవిశు
ద్ధవర్తనఁ ద్రివిష్టపము ల్వొలయంగఁజేయుశా। శ్వతపరసౌఖ్య సంపదల

తయుమదిసం । తాపంబుఁబొడమఁజేసెడి । నాపదకు౯ జళుకదింతయూ
రాయనుచు౯॥ ౮౫ ॥వ॥ చేయునదిలేక తనమనంబున సర్వజగత్కా
రణుండగు జగధీశ్వరునిలిపి నిరయహేతుభూతంబగు దేహేచ్ఛ వదలి
ప్రాయోపవేశంబునం బ్రాణత్యాగంబుఁజేసిపరముఁగందునని నిశ్చయిం
పఁగపిల విపులమతిగావునఁ దదింగితంబెఱింగి తానును దక్షిణాచ
రణ ప్రయత్నయగుడు ॥౮౬॥ సీ॥ చెలువైనసేసఁగ్రొన్నెలవంకయొకవం
క నొకవంకనవకుందముకుళదామ । మనువైననెమ్మేన నునుబూతియొక
వంకనొకవంక కపురంపు టూరపుపూత । పొలుపైనకుత్తుకఁబునుక పే
రొకవంక నొకవంకనవ్యమౌక్తికపుసరము । లలిమించు కెంగేలఁజిలువ
సొమ్మొకవంక నొకవంకమగరాల యొప్పుకడెము । కప్పురపు చాయ
సామేనఁగడలుకొనఁగఁ । గడమసామేన మెుగులుడాల్గ్రిందుకొనఁగ ।సగ
ముహరుడునుమలపట్టి సగముగాఁగ। నెదుటఁగనుపట్టె పెన్నందినెక్కి
మింట ॥ ౮౭ ॥ తే॥ అట్లుసాక్షాత్కరించిన యభవునద్రితనయఁగ
నుగొనికడుభక్తితత్పరతను । కపిలయును జిత్రకాయంబు గారవమున।
వినయమిగురొత్తఁ బ్రణమిల్లివేగలేచి ॥ ౮౮ ॥ ఉ॥ లిబ్బినిగన్న పేఁద
లబలె౯ మదినిండుముదంబుసంభ్రమం ।బబ్బురపాటుమైపులక లల్లనఁ
దోపఁగ భక్తియుక్తిపె । ల్లుబ్బిమనంబుల౯ దిటవునూని మహేశు ను
మ౯ మనీష చేఁ । బ్రబ్బినమంజువాక్సరణిఁబ్రస్తవమిట్టులొనర్చె నేర్పు
న౯॥ సీ॥ జగములన్నియునెప్డుసంరక్షయొనరింపలీలఁగైకొను కృపావాలు
రార । ఘనతమోనిద్రావకాశమందాత్మలబోధించు శేముషీ పూర్ణులా
ర । తలఁచినంతనదేవతాకదంబేచ్ఛల సమకూర్చులోకైక చతురులా
ర । చేతనానీకంబుఁజేపట్టియపవర్గ మార్గంబుఁజూపు సన్మహితులార ।
సిరియు విభవము దెలివియుఁ జిరసుఖంబు । నలవడఁగఁ జేయునట్టిమహా
త్ములార । యతులకారుణ్య కలితనిత్యాత్ములార । మీశరణమిందు సదు
మ్మామహేశులార ॥ ౯౦ ॥ ఉ॥ ఆదిమదంపతుల్ బుధజనావన పావ
నసన్మతుల్ దయా । వాదమహారతుల్ భువన వర్ణితదివ్యతరాకృతుల్ జ
గన్మోదహితుల్ ఘనాఘచయ మోచనసువ్రతు లిష్టకామ్యసం । పాది

తభక్తసంతతులు భవ్యులుమీరలుమమ్ముమన్నుఁడీ ॥ ౯౧ ॥ ఉ ॥ ధన్యులఁజేయుఁడీభవము ధన్యతనొందఁగనిందుపేర్మితో। మన్యువుబుచ్చి వైచి మునిమండలచిత్తసరోజభృంగసా । మాన్యులమాన్యులన్ మిముసమంజసభావముతోడ గొల్చుమ।మ్మన్యులలీలఁజూడకసమాదరణంబెదఁదొల్కుచుండఁగన్ ॥ ౯౨ ॥ వ॥ ఇట్లునిశ్చలచిత్తంబులఁదమ్ముఁబ్రస్తుతింపఁ బరమసమ్మోదకలిత స్వాంతులును దరహాసభాసురాననాంభోజులును నగుచు ధేను శార్దూలంబుల పైన పాంగదృక్సుధారసంబు జిలికి మధుమధురీణ గంభీరాలాపంబులఁబార్వతీపరమేశ్వరులిట్లనిరి ॥ ౯౩ ॥ క॥ ఉరుసత్యవ్రతనిష్ఠా । పరతన్ గారుణ్యహృదయ బంధురతన్ మీ । యిరువురతోఁబోలంగల । వరమతులంగానమీ భువనతలమందున్ ॥ ౯౪ ॥ శా॥ తిర్యగ్జాతిజనించి దేహములనెంతేకాంక్షఁబోషించుసా। కర్యంబున్విడిరాగమత్సరములం ఖండించిచేతోగతిన్ । స్థైర్యస్థైర్యము లూతగాఁగొనిజగ ద్వ్యాపారముజ్జించుస । చ్చర్యాలాలసులైనమీచరితలాశ్చర్యంబు పుట్టించెడిన్ ॥ ౯౫ ॥ ॥ వ ॥ అనికపిలనుద్దేశించి ॥ మ ॥ ఇటులోకప్రథితంపు సత్యవచనంబేపారనెవ్వారుప్ర । స్ఫుట ధీపాథినిదీర్చిరున్నతిశిబిం బోల్పంగరాదింతయున్ । బటుదానక్రియ నీకుగోకులమణీపంకేభరేఖాస్పృణీ। కుటిలాత్మవ్యతిరేక సూనృత వచోక్షుద్రైకవాగ్ధోరణీ॥ ॥ ౯౬ ॥ వ ॥ అనివ్యాఘ్రిమునుద్దేసించి ॥ చ ॥ పసిపలలంబుమెక్కుచునపారదయారహితాత్మ వర్తివై। యసదృశఘోరకృత్యమునకంజకకుక్షిభరించునీవునీ। యొసకముమాని ప్రాణివధయిచ్చను నిందయటంచునెంచిదు। ర్వ్యసనమడంచినిర్మలతనందుటచిట్టలుగాదెబ్బులీ ॥ ౯౭ ॥ వ ॥ అని మఱియు ధేను శార్దూలంబుల నుద్దేశించి ॥ చ ॥ తనువులుగల్గునన్కసుఖతత్పరులై మముగొల్చుచుండినన్ । గనఁగలరంత్య

తృతీయాశ్వాసము

కాలమునఁ గ్రన్ననమాపదవిఁ శుభాత్ములై । మనమున సంతసఁ
డమరఁ జనుడిచ్చఁ జరింపనంచుబ । ల్కనికరమారఁ బల్కి త్వరగఁ
ప్పుడుమామహేశ్వరుల్ ॥ ౯౮॥ క॥ అంతటఁ గపిలయు వ్యాఘ్రియు వ
గఁతమందుముదమునందుచు గిరిజా । కాంతుఁదలంచుచుఁ జనిదే । ప
తంబున శివపదంబునందినవనుచుఁ ॥ ౯౯ ॥ క॥ మునునలువ నారద
నకుఁ । ఘనకరుణామృతరసంబు గడలుకొనంగఁ । వినుపించె నీచరిత
యని । యనువుగసూతుండుమునుల కర్థిలిఁ జెప్పెఁ ॥ ౧౦౦॥ ఉ॥ ఈ
కథనెవ్వరేని మదిహెచ్చిన కౌతుకమార వ్రాసినఁ । జోకబఠించినఁ
వినినశుద్ధమతిం జెలువొందిసంతతా । స్తోకగిరీశ వైభవముతోఁ దులకిం
చుచురాజితాద్రిరా । జౌకసులై మహాముదమునందుచు నుందురశేష
కాలముఁ ॥ ౧౦౧॥ శా॥ క్షీరాంభోధికుమారికాపృథుకుచశ్రీరమ్యతావీక్ష
ణా । పారీణానిజభక్తచిత్తకమల వ్రాతస్థితిప్రాంచితా । ధీరామేయసుఖ
ప్రదాయకదయాబ్ధిదివ్య తేజోమయా । సూరేందుస్మితచారునేత్ర యు
గళా శ్రుత్యంతకాంతావరా ॥ ౧౦౨ ॥ క॥ కౌస్తుభమణి మాలావృత ।
కస్తూరీ వాసనా ప్రకాశితహృదయా । నిస్తులగుణ భక్తజన । ప్రస్తవ్య
పదాంబుజాక్ష భాస్కరతేజా ॥

గద్య॥ ఇదిశ్రీహయగ్రీవ చరణారవింద మకరందపూరిత
పాత్ర కౌశికసద్గోత్ర వీరరాఘవార్య పుత్ర
ర్య ప్రణీతంబైన కపిలా చిత్రకావ్యా
నందు సర్వంబును తృతీయా